www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 215 గురువారం, ఏప్రిల్ 30, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# తెలంగాణలో ఉద్యోగులకు

## రూ.1000 కోట్ల బకాయిల విడుదల



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు రూ. 1000 కోట్ల నిధులను బుధవారం విడుదల చేశారు. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల్లో నెలకు రూ.700 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీ ప్రకారం మార్చి 2026 వరకు చెల్లింపులు కొనసాగాయి. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం నుంచి నెలవారీ విడుదలను రూ.1000 కోట్లకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.రూ.వెయ్యి కోట్లు విడుదలఈ నిర్ణయంతో ఏప్రిల్ నెలకు సంబంధించిన మొత్తం రూ.1000 కోట్లను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. దీని ద్వారా ఉద్యోగులపై ఉన్న ఆర్థిక ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా ఈ నిర్ణయం పెద్ద ఊరట కలిగించింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలన్నీ క్లియర్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీని వల్ల వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెడికల్ బిల్లుల చెల్లింపులను వేగవంతం చేసి, ఆలస్యం లేకుండా క్లియర్ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం మెడికల్ బిల్లులు ప్రాధాన్యతగా చెల్లిస్తున్నట్లు సమాచారం. ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పెండింగ్ బకాయిల విడుదల, జీపీఎఫ్ క్లియర్, మెడికల్ బిల్లుల చెల్లింపుల వేగవంతం అన్ని కలిపి ఉద్యోగులకు గణనీయమైన ఉపశమనం కలిగించాయి. ఈ నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు భారీ ఊరట లభించింది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) బకాయిలన్నింటినీ తాజా నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ జీవితాంతం సేవలు అందించి, రిటైర్మెంట్ తర్వాత తమ సొంత నిధుల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఈ చెల్లింపులు కొండంత అండగా నిలవనున్నాయి. కేవలం జీపీఎఫ్ మాత్రమే కాకుండా, విద్యార్థుల కు అందాల్సిన స్కాలర్‌షిప్‌ల చెల్లింపులకు కూడా ఈ నిధుల ద్వారా మార్గం సుగమమైంది.ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు సంబంధించి కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మెడికల్ బిల్లుల చెల్లింపులో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని, వాటిని ఎప్పటికప్పుడు ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మెడికల్ బిల్లుల రీయింబ ర్స్‌మెంట్ ప్రక్రియ అత్యంత వేగంగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా జరుగుతోంది. ఉద్యోగుల ఆరోగ్య అవసరాల విషయంలో రాజీ పడకూడదన్న ప్రభుత్వ సంకల్పం ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది.

# తెలంగాణ పదో తరగతి ఫలితాల విడుదల




**హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధ వారం మధ్యాహ్నం ప్రభుత్వ సల హాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత అని టైప్ చేసి హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు.

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10%
తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14%
ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86%
ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71% ఉత్తీర్ణత
ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30%
హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23%

### ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి వచ్చేది

# కాంగ్రెస్సే



**నిజామాబాద్, ఏప్రిల్ 29:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీ సీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబా ద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసి ందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

## 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం




**బంగాల్ :**బంగాల్ రెండోవిడత పోలింగ్ బుధవారం ముగియటంతో ఎగ్జిట్ ఫలితాలు విడుద లయ్యాయి. బంగాల్, అసోం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరికి సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ రిలీజ్ అయ్యాయి. అసోంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే హ్యాట్రిక్ కొట్టనుందని ఎగ్జిట్ ఫలితాలు వెల్లడయాయి. దాదాపు ఏడు సంస్థలు అంచనాలు విడుదల చేయగా అన్నీ కూడా కమలం పార్టీకే జైకొట్టాయి. అటు కేరళ శాసనసభ ఎన్నికల్లో ఖణఖీ కూటమి విజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. 140 స్థానాలున్న కేరళ అసెంబ్లీలో అధివిజయం సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ కారం చేపట్టడానికి స్థానాల్లో విజయం సాధించాల్సి ఉండగా మెజార్టీ మార్క్‌ను ఖణఖీ కూటమి అందుకుంటుందని పేర్కొన్నాయి.

### బాబు జేబులో

# బాల కార్మికుల కష్టం!


- ఇటుక బట్టీలలో మగ్గుతున్న బాల్యం... అధికారుల నిర్లక్ష్యం?
- అధికారులు తనికీలు చేసినా చర్యలు లేవు.
- పొల్యూషన్ లేదంటున్న.. ఆ శాఖ.!
- చెరువును ‘తవ్వలే’ అంటున్న మైనింగ్.!
- బంక మట్టి డంపింగ్ చేస్తున్న చూస్తున్న రెవెన్యూ.?



**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 29 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్‌--గండి మైసమ్మ రెవెన్యూ పరిధిలోని కోతినారు చెరువు ప్రాంతంలో అక్రమ ఇటుక బట్టీ వ్యవహారం స్థానికంగా ఆందోళనకు దారితీస్తోంది. బట్టీ నిర్వహణ కారణంగా దట్టమైన పొగలు వెదజల్లుతూ, పరిసర ప్రాంత ప్రజలు శ్వాసకోశ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికుల ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ, పొల్యూషన్, మైనింగ్ తదితర నాలుగు శాఖల అధికారులు ఇటీవల ప్రాంతాన్ని సందర్శించారు. అయితే, వారి పర్యటన సమయంలోనే అక్కడ ఎలాంటి అక్రమ కార్యకలాపాలు లేవన్నట్టుగా వెళ్లిపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని ప్రజలు అంటున్నారు. అదే సమయంలో బయట ప్రాంతాల నుంచి టన్నుల కొద్దీ బంక మట్టి డంపింగ్ జరుగుతున్న దృశ్యాలు కనిపించినప్పటికీ, అధికారులు దానిపై విచారణ చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది.పొల్యూషన్ శాఖ “ఇక్కడ కాలుష్యం లేదు” అని చెప్పడం, మైనింగ్ శాఖ “చెరువు తవ్వకాలతో తమకు సంబంధం లేదు” అని స్పష్టం చేయడం, రెవెన్యూ శాఖ డంపింగ్‌ను కళ్లారా చూసినా చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా, ఇటుక బట్టీలలో బాల కార్మికులు పనిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. మిగతా 2లో...

### ఆర్మీ కేటాయించిన స్థలం

# కబ్జా...!



- పోలీసులకు కేటాయించిన స్థలం ఆయన తగ్గేదేలే అంటున్న కబ్జా రాయుళ్లు..
- ముఠాగా ముగ్గురు.. ప్రభుత్వ అధికారులకే చుక్కలు..!
- ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి కోట్లకు పడగ..
- పేద ప్రజలే వారికి ఆదాయ మార్గం.

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 29 (పీపుల్స్ న్యూస్)** గాజులరామారం లోని సర్వే నెంబర్ 307 లో ముగ్గురు కబ్జా రాయుళ్ళు అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని కోట్లు సంపాదిస్తున్నాను. సదరు కబ్జా రాయుళ్లు ఏకంగా దర్జాగా గదులను నిర్మించి 60 గజాల స్థలాన్ని 15 లక్షలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. పేద మరియు మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకుని “తక్కువ ధరలో ఇల్లు” అనే ఆశ చూపిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని బాధితులు చెబుతున్నారు. సరైన పత్రాలు లేకుండా అమ్మకాలు జరిపినా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం మిగతా 2లో...

# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు



**హైదరాబాద్, ఏప్రిల్ 29:**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ‘ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించ గా, ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ) ఆధ్వర్యంలో 2,623, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు నడుస్తున్నాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 6,500 లారీలను సిద్ధం చేశారు. ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరింది. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచారు. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతులకు ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. 3.46 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడం ద్వారా 64,779 మంది రైతులకు లబ్ధి చేకూరింది. అలాగే, 30,220 మెట్రిక్ టన్నుల సెనగ కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యింది’ అని అన్నారు.

### మే 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి

# హ్యాట్రిక్ సాధిస్తాం



**హర్దోయీ:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావ రణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియో గించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హోర్డోయీలో ‘గంగా ఎక్స్‌ప్రెస్‌వే’ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావి ంచారు. బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తో ంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడి యాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దా ల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను’ అని మోదీ అన్నారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నిక‌ల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధి ంచనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంక ల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు.

గురువారం,
ఏప్రిల్ 30, 2026
పీపుల్స్ న్యూస్




# బాబు జేబులో బాల కార్మికుల కష్టం!

(మొదటి పేజీ తరువాయి)










ఇది బాలల హక్కుల ఉల్లంఘనగా భావిస్తున్నారు. చెరువు పరిసర ప్రాంతం పర్యావరణ పరిరక్షణకు కీలకమైనది కావడంతో, అక్రమ తవ్వకాలు మరియు బట్టీ నిర్వహణ వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, అక్రమ ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాల కార్మికులను రక్షించాలని, కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పొల్యూషన్ తో విషం గా మారిన చెరువు.

దుండిగల్ గండి మైసమ్మ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టీల వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన దళితులు ఇతర వర్గాలకు చెందిన అసైన్డ్ భూములను లీజుకు తీసుకుని, వ్యవసాయం చేయాల్సిన భూముల్లోనే ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయానికి అనుకూలమైన ఈ భూముల్లో బట్టీలు నిర్వహించడం వల్ల చుట్టుపక్కల ఉన్న పంట పొలాల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోందని రైతులు వాపోతున్నారు. బట్టీల నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ, ధూళి కారణంగా నేల నాణ్యత దెబ్బతింటోందని, పంటల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని చెబుతున్నారు. ఇంకా, ఈ బట్టీలలో బాల కార్మికులను వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చదువుకునే వయసులో పిల్లలు కష్టపడి పని చేయడం స్థానికులను కలచివేస్తోంది. "పిల్లల భవిష్యత్తు నాశనం అవుతోంది" అంటూ పలువురు కంటతడి పెట్టుకుంటున్నారు. ఇదిలా ఉంటే, సమీపంలోని కోతినారు చెరువు కాలుష్యానికి గురై, చేపలు సైతం బతకలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. ఈ కాలుష్యం కేవలం నీటి జీవులకు మాత్రమే కాకుండా, ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇటుక బట్టీలను జనావాసాల మధ్య నిర్వహించడం చట్ట విరుద్ధమని, ఇప్పటికే ప్రభుత్వం పరిశ్రమలను నగర శివారులకు తరలించాలని సూచించినప్పటికీ, ఇక్కడ మాత్రం ఎలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకుని ఇటుక బట్టీలను ఇక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటాయా లేదా అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.

# శాంతి చర్చల పేరుతో దొంగాట !

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఎప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింప జేస్తోంది. హార్మూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హోర్ముజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్తిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు.

# ఆర్మీ కేటాయించిన స్థలం కబ్జా...!



(మొదటి పేజీ తరువాయి)





చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతున్నా రెవెన్యూ, మున్సిపల్ శాఖలు మౌనం వీడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొందరు అధికారుల సహకారం లేకుండా ఇలాంటి దందా సాధ్యం కాదని ప్రజలు అనుమానిస్తున్నారు. గతంలో అనేక మంది ప్రభుత్వ భూ అక్రమనపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అటువైపు నుంచి స్పందన లేదని పేర్కొంటున్నారు. ఇలా ఉండగా స్థలాన్ని పోలీసులకు కేటాయించినప్పటి కబ్జా రాయుళ్ళు మాత్రం వెనకడుగు వేయకుండా రెట్టింపైన వేగంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించే పనిలో ఉన్నారు. ఒక విధంగా చెప్పాలంటే పోలీసులు వర్సెస్ రాయులుగా సమస్య ముదిరింది.

## కేసులు పెట్టినా వెనకడుగు లేని కబ్జా రాయుళ్లు..
## అధికారులపై ప్రజల అనుమానాలు.

గాజులరామారం ప్రాంతంలో ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారం రోజురోజుకూ తీవ్రంగా మారుతోంది. సర్వే నెంబర్ 307 పరిధిలో అక్రమంగా భూములను ఆక్రమించిన కబ్జా రాయుళ్లు, పోలీసులు కేసులు నమోదు చేసినప్పటికీ ఎలాంటి భయం లేకుండా దర్జాగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఈ భూమిని పోలీస్ శాఖకు కేటాయించిన నేపథ్యంలో అధికారులు పెద్ద ఎత్తున నిఘా ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. కొంతమందిపై కేసులు కూడా నమోదు చేశారు. అయినప్పటికీ, ప్రధానంగా వ్యవహరిస్తున్న కబ్జా రాయుళ్లు మాత్రం వెనక్కి తగ్గకుండా మరింత ధైర్యంగా కబ్జాలను కొనసాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

గతంలో ఈ ప్రాంతంలో హైడ్రా విభాగం భారీగా కూల్చివేతలు చేపట్టినా, అదే స్థలంలో తిరిగి అక్రమ గదులను నిర్మించుకోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండానే కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి, వాటి ద్వారా లాభాలు పొందుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, రెవెన్యూ అధికారులు మాత్రం ఆ భూమిని ఇప్పటికే పోలీస్ శాఖకు అప్పగించామని చెప్పి బాధ్యత నుంచి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

శాఖల మధ్య సమన్వయం లోపం కారణంగా అక్రమాలు అడ్డుకట్ట వేయ లేకపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి కబ్జా రాయుళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఫలితం ఏదైనా... బిడ్డలను అక్కున చేర్చుకోండి!

**పరీక్ష ఫలితాలు జీవితానికి ముగింపు కాదు**
**-- బాలానగర్ సీఐ టి. నరసింహ రాజు సందేశం**



**బాలానగర్ ఏప్రిల్ 30 ( పీపుల్స్ న్యూస్)** తెలంగాణలో రాష్ట్రంలో పదవతరగతి ఫలితాల సందడి మొదలైంది. ఒకవైపు ఆనందం... మరోవైపు ఆందోళనతో ఉన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాలానగర్ పోలీసులు ఒక బలమైన సందేశం అందించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు కీలక సూచనలు సూచనలు చేశారు. "మార్కులు కేవలం ఒక అంకె మాత్రమే... అవి మీ జీవితాన్ని నిర్ణయించవు!" "ఫలితం ఏదైనా... అది ముగింపు కాదు, కొత్త ఆరంభానికి తొలి అడుగు!" విద్యార్థులకు ఫలితాలు అనుకున్నట్టు రాకపోయినా నిరాశ చెందకండి. ఆత్మహత్యలాంటి తీవ్రమైన నిర్ణయాలకు దూరంగా ఉండండి. ఓటమి కూడా విజయం వైపు తీసుకెళ్లే మార్గమే అని గుర్తుంచుకోండి. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెట్టకండి, ఇతరులతో పోల్చి వారి మనసు నొప్పించకండి, వారు మౌనంగా ఉన్నా... ఒంటరిగా ఉంటే వెంటనే మాట్లాడి ధైర్యాన్ని ఇవ్వండి. ప్రేమ, సహనం, అండ... ఇవే పిల్లలకు నిజమైన బలం అత్యవసర సహాయం కోసం డయల్ చేయండి: 100 అవసరమైతే మానసిక నిపుణుల సహాయం తీసుకోండి "ప్రాణం ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది... మీ బంగారు రేపటి పునాది మీ జీవితం!" సైబరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారు. ఒక పరీక్ష ఫలితం మీ కథను నిర్ణయించదు... మీ ధైర్యమే మీ భవిష్యత్తును నిర్మిస్తుంది!


# చాదర్‌ఘాట్ పోలీసుల మానవతా దృక్పథం

**ఐదుగురు నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించిన పోలీసులు**



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 29 (పీపుల్స్ న్యూస్) :** పోలీసులంటే కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా సామాజిక బాధ్యతలోనూ ముందుం టారని చాదర్‌ఘాట్ పోలీసులు నిరూపిం చారు. రోడ్డు పక్కన నిరాశ్రయులుగా పడి ఉన్న ఐదుగురు వ్యక్తులను గుర్తించి, వారికి తగిన ఆశ్రయం కల్పించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.బుధవారం ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో మలక్‌పేట్ గంజ్ మార్కెట్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై కొందరు అపరిచిత వ్యక్తులు నివాసం ఉంటున్నట్లు చాదర్‌ఘాట్ పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం అందింది. వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకుని ఐదుగురు వ్యక్తులను గుర్తించారు. వారి వివరాలు: వేణుగోపాల్ (46 సం॥),నరసింహ (60 సం॥),కృష్ణ (70 సం॥),భరత్ ఛెత్రి (35 సం॥),అనిల్ (35 సం॥) తీవ్రమైన ఎండలో, సరైన ఆహారం, వసతి మరియు ఆదరణ లేక ఇబ్బంది పడుతున్న వీరిని చూసి చలించిన పోలీసులు, మానవతా దృక్పథంతో తక్షణ సహాయం అందించారు. వారి గౌరవానికి భంగం కలగకుండా, సురక్షితమైన సంరక్షణ కోసం ఐదుగురిని నగరంలోని ఒక షెల్టర్ హోమ్‌కు తరలించారు. అక్కడ వారికి అవసరమైన వసతి,వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు.పోలీసుల ఈ చొరవను స్థానిక ప్రజలు , స్వచ్ఛంద సంస్థలు అభినందించాయి.

# తెలంగాణ సచివాలయంలో పోలీస్ అధికారిగా నటిస్తున్న వ్యక్తి అరెస్ట్






**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో,ఏప్రిల్ 29 (పీపుల్స్ న్యూస్)** : తెలంగాణ సచివాలయంలో పోలీస్ అధికారిగా నటిస్తూ, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఒ )తో సంబంధాలు ఉన్నాయని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న ఓ వ్యక్తిని హైదరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం...... అంబర్‌పేట్, హైదరాబాద్ రామంతాపూర్ రోడ్, వాసవి నగర్ కు చెందిన తటూరి రవి (అలియాస్ చరణ్ యాదవ్, అలియాస్ నిఖిల్ యాదవ్ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితుడిపై సుమోటోగా కేసు నమోదు చేశారు. నిందితుడు పూర్తి స్థాయి పోలీస్ యూనిఫాం ధరించి తెలంగాణ సచివాలయ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. తాను ముఖ్యమంత్రి భద్రతా విభాగంలో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నానని నకిలీ గుర్తింపుతో చలామణి అయ్యాడు. ఎటువంటి ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండా ముఖ్యమంత్రితో నేరుగా సమావేశాలు ఏర్పాటు చేయిస్తానని ప్రజలకు నమ్మబలికాడు. నిందితుడు యూనిఫాంలో ఉన్నప్పుడు ఒక 'ఇన్‌స్టాగ్రామ్ రీల్' చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినట్లు తేలింది. ఆ వీడియోలో ప్రజలకు సహాయం చేస్తానని హామీ ఇస్తూ, తన నకిలీ వేషధారణతో వారి నమ్మకాన్ని చూరగొనే ప్రయత్నం చేశాడు. నిందితుడు రవి 2018లో గోషామహల్ లోని ఒక క్యాంటీన్‌లో పనిచేసేవాడు. అక్కడ నిత్యం పోలీసులను గమనిస్తూ, యూనిఫాం పట్ల ఉండే అధికారం మరియు గౌరవం పట్ల వ్యామోహం పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఇటీవల అంబర్‌పేట్‌లో ఒక పోలీస్ కిట్‌ను కొనుగోలు చేశాడు. సోషల్ మీడియాలో తన నకిలీ వ్యక్తిత్వా న్ని నిర్మించుకుని ప్రజలను మోసం చేయడం ప్రారంభించాడు. ఒక పోలీస్ ఖాకీ యూనిఫాం , ఒక జంగిల్ ప్యాటర్న్ యూనిఫాం , ఒక బెరెట్ క్యాప్ , ఒక ఖాకీ క్యాప్ ఒక బ్లాక్ బెల్ట్ రెండు బ్లాక్ విజిల్ కార్డ్స్ "చరణ్ యాదవ్" అని ఉన్న నేమ్ ప్లేట్ ఒక మోటరోలా +34 మొబైల్ ఫోన్ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రాజేందర్ ఈ కేసులో దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తున్నారు. సైఫాబాద్ ఎస్‌హెచ్‌ఓ (ఎల్&ఓ) ఏ. సీతయ్య, సైఫాబాద్ డివిజన్ ఏసీపీ శ్రీ ఆర్. సంజయ్ కుమార్ గారి మార్గదర్శకత్వంలో నిందితుడిని గుర్తించి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. రాజేందర్, ఎస్.ఐ శ్రీమతి వి. పరమేశ్వరి, పిసి 1607 జి. ప్రశాంత్,పిసి 8361 ఎస్.మహేష్ మరియు ఇతర సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రజాదర్బార్ లో వచ్చిన అన్ని దరఖాస్తులు మూడు నెలల్లో పరిష్కారం...

**రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**
**త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ ప్రారంభం**





**ఖమ్మం/ఏప్రిల్ 29/(పీపుల్స్ న్యూస్)**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో పరిపాలన కొనసాగుతోందన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పాలేరు నియోజక వర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీ లను క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు వ్యక్తిగతంగా ఉన్న సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం విజయవంతం గా సాగుతోందన్నారు.ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గరిష్టంగా మూడు నెలలలోగా తప్పనిసరిగా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. న్యాయబద్ధమైన ప్రతి దరఖాస్తును తప్పకుండా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గతంలో పదేళ్లపాటు పాలన చేసిన వారు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని విమర్శిస్తూ, ధనిక రాష్ట్రంగా ఉన్నప్పటికీ పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, ఆరెంపుల గ్రామానికి 109 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు.రూరల్ మండలం పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాల్లో 386 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టిన పరిస్థితులను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పూర్తి మద్దతుగా నిలుస్తోందన్నారు. వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నా మని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే మొత్తం 20,656 కోట్లతో సుమారు 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రతి ప్రజాదర్బార్‌లో అధికంగా ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. గతంలో ధరణి పేరుతో ఏర్పడిన సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించామని పేర్కొన్నారు.న్యాయమైన సాధా బైనామా దరఖాస్తులను రాబోయే 45 రోజుల్లో పరిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కొత్త ఆసరా పెన్షన్ల మంజూరు, రేషన్ కార్డుల జారీ వంటి అంశాలను సానుకూలంగా పరిశీలించి అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే త్వరలో ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశను ప్రారంభించి మరింత మంది అర్హులైన పేదలకు గృహ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూలి పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆరెంపుల నాల్గవ క్లస్టర్‌గా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు తమ దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని సూచించారు.మంత్రి ఆదేశాల మేరకు ప్రతి క్లస్టర్‌లో వచ్చిన దరఖాస్తులను నమోదు చేసి, వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి దరఖాస్తును డిజిటల్‌గా నమోదు చేసి పారదర్శకంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్., విద్యుత్ శాఖ, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, అడిషనల్ ఎస్పీ, జిల్లా అధికారులు,ఆర్డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ చెరబండ రాజు నగర్‌లో పాఠశాల నిర్మాణ వ్యర్థాల సమస్యకు పరిష్కారం

**-- జీహెచ్‌ఎంసీ అధికారులకు కాంగ్రెస్ నేత మట్టే ప్రసన్న కుమార్ కృతజ్ఞతలు**



**బాలానగర్ ఏప్రిల్ 30 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజు నగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న నూతన పాఠశాల వద్ద ఏర్పడిన వ్యర్థాల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. పాఠశాల నిర్మాణ పనుల సమయంలో నాలా కాల్వపై ఉన్న శిథిలాలు, మట్టి మరియు ఇతర వ్యర్థాలను పాఠశాల పక్కనే డంప్ చేయడం వల్ల విద్యార్థులు, స్థానిక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను స్థానికులు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేక చొరవతో ఆయన సూచనల మేరకు బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్ వెంటనే స్పందించి జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మట్టే ప్రసన్న కుమార్, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న పరిపాలనా నిర్ణయాల వల్ల జీహెచ్‌ఎంసీ పరిధిలోని సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని, ముఖ్యంగా జీహెచ్‌ఎంసీని విభజించడం, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల్లో 'ప్రజావాణి' కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఇది ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ఒక మంచి నిర్ణయని,ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తే, త్వరితగతినపరిష్కారం సాధ్యమవుతుందని ఆయన సూచించారు.


# కార్మికుల ఐక్యతకు మేడే పర్వదినాన్ని ఘనంగా జరుపుకుందాం


**పరీక్ష ఫలితాలు జీవితానికి ముగింపు కాదు**
**-- బాలానగర్ సీఐ టి. నరసింహ రాజు సందేశం**





**బాలానగర్ ఏప్రిల్ 30 ( పీపుల్స్ న్యూస్):**తెలంగాణలో రాష్ట్రంలో పదవతరగతి ఫలితాల సందడి మొదలైంది. ఒకవైపు ఆనందం... మరోవైపు ఆందోళనతో ఉన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాలానగర్ పోలీసులు ఒక బలమైన సందేశం అందించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు కీలక సూచనలు సూచనలు చేశారు. "మార్కులు కేవలం ఒక అంకె మాత్రమే... అవి మీ జీవితాన్ని నిర్ణయించవు!" "ఫలితం ఏదైనా... అది ముగింపు కాదు, కొత్త ఆరంభానికి తొలి అడుగు!" విద్యార్థులకు ఫలితాలు అనుకున్నట్టు రాకపోయినా నిరాశ చెందకండి. ఆత్మహత్యలాంటి తీవ్రమైన నిర్ణయాలకు దూరంగా ఉండండి. ఓటమి కూడా విజయం వైపు తీసుకెళ్లే మార్గమే అని గుర్తుంచుకోండి. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెట్టకండి, ఇతరులతో పోల్చి వారి మనసు నొప్పించకండి, వారు మౌనంగా ఉన్నా... ఒంటరిగా ఉంటే వెంటనే మాట్లాడి ధైర్యాన్ని ఇవ్వండి. ప్రేమ, సహనం, అండ... ఇవే పిల్లలకు నిజమైన బలం అత్యవసర సహాయం కోసం డయల్ చేయండి: 100 అవసరమైతే మానసిక నిపుణుల సహాయం తీసుకోండి "ప్రాణం ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది... మీ బంగారు రేపటి పునాది మీ జీవితం!" సైబరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారు. ఒక పరీక్ష ఫలితం మీ కథను నిర్ణయించదు... మీ ధైర్యమే మీ భవిష్యత్తును నిర్మిస్తుంది!

# ప్రైవేట్ వాహనంపై అనధికారికంగా సైరన్ ఉపయోగించిన వ్యక్తులపై కేసు నమోదు






**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 29 (పీపుల్స్ న్యూస్) :** ప్రైవేట్ వాహనంపై అనధికారికంగా సైరన్ ఉపయోగించడం, "విఐపీ స్టిక్కర్లను దుర్వినియోగం చేయడం , విధుల్లో ఉన్న పోలీసు అధికారులతో దురుసుగా ప్రవర్తించినందుకు కారు యజమానితో పాటు అతని డ్రైవర్ పై గోషామహల్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు.వివరాల ప్రకారం....... మంగళవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో, గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎమ్. రాఘవేంద్ర తన సిబ్బందితో కలిసి గోషామహల్ లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ వద్ద తెల్లటి ఫార్చ్యూనర్ (టీఎస్ 09 ఎఫ్పీ 5004) వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ వాహనం సైరన్ ఉపయోగిస్తున్నట్లు గమనించారు, ఈ ఉల్లంఘన గతంలో సోషల్ మీడియాలో కూడా దృష్టిని ఆకర్షించింది.వాహనాన్ని ఆపినప్పుడు, అందులో ఉన్న గిరీష్ అగర్వాల్ అధికారులతో అనాగరికంగా ప్రవర్తించడమే కాకుండా, సైరన్ , విఐపీ స్టిక్కర్ల వినియోగాన్ని సమర్థించుకోవడానికి ఒక "నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్" కు చెందిన ఐడి కార్డును చూపించారు. అధికారిక ఫిర్యాదు మేరకు, గోషామహల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వాన్ని మోసం చేయడం, వేరొకరిలా నటించడం ప్రజలలో భయాందోళనలు సృష్టించడం , ట్రాఫిక్ భద్రతా నిబంధనలను ఉల్లంఘించడం వంటి ఆరోపణలు వీరిపై ఉన్నాయి. సంబంధిత వాహనాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం గోషామహల్ లా అండ్ ఆర్డర్ (L&O) పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023 లోని సెక్షన్ 35(3) ప్రకారం, ఏ-1 గిరీష్ కుమార్ అగర్వాల్, ఏ-2 హనుమ రెడ్డి, ఏ-3 కిటేష్‌లకు పోలీసులు అధికారిక నోటీసు జారీ చేశారు (ఏ-4 నాగేష్ పరారీలో ఉన్నారు). ఈ కేసులో వారి ప్రమేయంపై వివరణ ఇవ్వడానికి బుధవారం ఉదయం 10:00 గంటలకు గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని వారిని ఆదేశించారు.ప్రైవేట్ వాహనాలపై సైరన్లు మరియు ప్రభుత్వ/విఐపీ స్టిక్కర్లను అనధికారికంగా ఉపయోగించడం తీవ్రమైన నేరమని మరియు అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించినారు

గురువారం,
ఏప్రిల్ 30, 2026
హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# కానిస్టేబుళ్లకు తీపికబురు.. త్వరలోనే భారీగా పదోన్నతులు, సరికొత్త ప్రమోషన్ విధానం

**హైదరాబాద్** :తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుళ్ల దశాబ్దాల కాలపు నిరీక్షణ త్వరలో ముగియనుంది. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి పదోన్నతి పొందాలంటే దాదాపు పాతికేళ్లు వేచి చూడాల్సి వస్తున్న ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దేందుకు డీజీపీ శివధర్ రెడ్డి ఒక ప్రత్యేక కార్యచరణను రూపొందించారు. ఈ మేరకు ప్రభుత్వానికి పంపిన నివేదిక ఆమోదం పొందితే.. వేలాది మంది కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుళ్ల జీవితాల్లో ప్రమోషన్ల రూపం లో కొత్త వెలుగులు నిండనున్నాయి. తెలంగాణలో పోలీస్ స్టేషన్ల కేటగిరీల ఆధారంగా ఉన్న సిబ్బంది విభజన వల్ల పదోన్నతులు దక్కటం లేదు. ప్రస్తుతం ఒక ఏఎస్సై కింద 13 మంది కానిస్టేబుళ్లు ఉండటంతో.. పైస్థాయికి వెళ్లే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒక కానిస్టేబుల్ హెడ్‌కానిస్టేబుల్ కావడానికి 16 నుంచి 27 ఏళ్లు, అక్కడి నుంచి ఏఎస్సై కావడానికి మరో 7 నుంచి 11 ఏళ్లు పడుతోంది. ఈ జాప్యం వల్ల



క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి నిస్తేజం నెలకొంటున్నాయి. ఈ ప్రతిష్టంభనను తొలగించేందుకు డీజీపీ శివధర్ రెడ్డి కొత్తగా సగటు నిష్పత్తి విధానాన్ని తెరపైకి తెచ్చారు. ఇకపై ప్రతి ఏఎస్సై/ఏఆర్ఎస్సైకి ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు, నలుగురు కానిస్టేబుళ్లు మాత్రమే ఉండేలా మార్పులు చేయాలని ప్రతిపాదించారు. దీనివల్ల కేడర్ల మధ్య సమతుల్యత ఏర్పడి, పదోన్నతులు సకాలంలో వస్తాయి. ఈ కొత్త విధానం అమలులోకి వస్తే మొత్తం 15,582 మందికి పదోన్నతులు దక్కు తాయి. 8,560 మంది కానిస్టేబుళ్లకు హెడ్‌కా స్టేబుళ్లుగా, 7,022 హెడ్‌కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా ప్రమోషన్ లభిస్తుంది. మొత్తం పోలీస్ కానిస్టేబుళ్ల సంఖ్య 81,555 గానే ఉన్నప్పటికీ.. పై కేడర్లలో పోస్టుల సంఖ్య పెరగడం వల్ల ఈ మార్పు సాధ్యమవుతుంది. దీని ఫలితంగా ఏర్పడే 15,582 కానిస్టేబుల్ ఖాళీలను ప్రభుత్వం కొత్తగా భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ పదోన్నతుల ప్రక్రియ వల్ల ప్రభుత్వంపై ఏటా రూ. 71.3 కోట్ల అదనపు ఆర్థిక భారం పడనుంది. అయినప్పటికీ, పోలీసుల సంక్షేమం, పనితీరు దృష్ట్యా ప్రభుత్వం దీనిపై సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. త్వరలోనే ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకొని ప్రమోషన్లు కల్పించనున్నట్లు తెలిసింది. కొత్త డీజీపీగా సీవీ ఆనంద్. ఇక తెలంగాణకు కొత్త పోలీస్ బాస్ రానున్నారు. నూతన డీజీపీగా 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఈ నెల 30వ తేదీతో పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సీవీ ఆనంద్‌ను కొత్త డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ డీజీపీగా అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను ఇటీవలే యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన విషయం విధితమే. ఈ జాబితాలో సీనియర్ ఐపీఎస్ సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన సౌమ్య మిశ్రా, వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఉన్నారు. ఈ ముగ్గురిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం నూతన డీజీపీగా నియమించింది. గతంలో హైదరాబాద్ సీపీగా, ఏసీపీ డీజీగా, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ పనిచేశారు.

# టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం హాస్యాస్పదం



**యాదాద్రి, ఏప్రిల్ 29:** టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకా రుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడ మంటే పాన్ షాప్ పెట్టేంత సులువైం దన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుం దనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు:?



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** కాంగ్రెస్ పార్టీ తనకు మంత్రి పదవి ఇస్తానని చెప్పలేదని.. తాను అడగలేదని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం. ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ము తున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మ ని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభు త్వం చూపించింది' అని విమర్శిం చారు. అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున ్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజకవర్గాలను ఎంచుకుని పని చేస్తా మన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాల ని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# పది పరీక్షల ఫలితాలు.. తల్లిదండ్రులు, టీచర్లకు సీపీ సజ్జనార్ కీలక సూచనలు

**హైదరాబాద్** :తెలంగాణ పదో తరగతి పరీక్షలు వెల్లడి అయ్యా యి. ఈ నేపథ్యంలోనే పరీక్షలు రాసిన వారే కాకుండా వారి తల్లిదండ్రుల్లో కూడా టెన్షన్ నెల కొంది. ఈ క్రమంలోనే ఇటీవలె రిలీజ్ అయిన ఇంటర్ ఫలితాల తర్వాత పలువురు విద్యా ర్థులు.. ప్రాణాలు తీసుకోవడం, ఇళ్ల నుంచి పారిపోవడం వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్.. సోషల్ మీడియా వేదికగా కీలక సూచనలు చేశారు. పిల్లల పేరెంట్స్, ఉపాధ్యాయులు.. వారికి ధైర్యం చెప్పి.. ముందుకు నడిపించాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ట్వీట్ చేసిన సజ్జనార్.. "ఫలితం ఏదైనా విద్యార్థులను అక్కున చేర్చుకోండి.. మార్కులు మాత్రమే జీవితాన్ని శాసించలేవు. పదో తరగతి పరీక్షా ఫలితాల నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నాదొక విన్నపం. ఈ ఫలితాలు మీ జీవిత గమనాన్ని శాసించేవి కావు, మీ సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక చిన్న మలుపు మాత్రమేనని గుర్తించండి. ఇటీవలి ఇంటర్మీడియట్ ఫలితాల తర్వాత కొన్ని నిండు ప్రాణాలు అర్ధాంతరంగా గాలిలో



కలిసిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసింది" అని పేర్కొన్నారు."మార్కులు తక్కువ వచ్చాయని లేదా విఫలమయ్యామని ప్రాణాలు తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు, అది మీ కుటుంబాలకు తీరని శోకాన్ని మాత్రమే మిగులుస్తుంది. ఓటమి అనేది గెలుపుకు తొలిమెట్టు కావాలే తప్ప, జీవితానికి ముగింపు కాకూడదని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులకు ఒక మనవి... మీ ఆశలను, అంచనాలను పిల్లలపై భారంగా మోపి వారిని ఒత్తిడికి గురిచేయకండి. ఫలితం ఏదైనా సరే, మీ పిల్లలను ప్రేమమోపి వారిని ఒత్తిడికి గురిచేయకండి. ఫలితం గా అక్కున చేర్చుకోండి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపండి" అని సజ్జనార్ సూచించారు."మార్కుల కంటే మీ పిల్లల ప్రాణం, వారి చిరునవ్వు మీకు అత్యంత ముఖ్యం. ఫలితాల తర్వాత పిల్లల ప్రవర్తనను నిశితంగా గమనించండి; వారు ఒంటరిగా ఉన్నా, మౌనంగా ఉన్నా వారి వెన్నంటి ఉండి ధైర్యం చెప్పండి. అవసరమైతే మీ పనులన్నీ పక్కన పెట్టి, ఒక రోజంతా వారితో గడిపి, వారి మనసులోని భయాన్ని పోగొట్టండి. ఉపాధ్యా యులు కూడా ఈ సమయంలో విద్యార్థులతో సంభాషించి, ఫెయిల్యూర్ అనేది తాత్కాలిక మేనని, భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు ఉంటాయని భరోసా కల్పించాలి" అని సీపీ పేథ?క్నారు."చదువులో వెనుకబడిన ఎందరో వ్యక్తులు పట్టుదలతో శ్రమించి నేడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి చేరుకున్నారన్న నిజాన్ని ఎవరూ మరువవద్దు. పరీక్షల కంటే ప్రాణం గొప్పది, మీ వెనుక ఒక కుటుంబం ఉందని, మీ కోసం వారు తపిస్తున్నారని ఆలోచించండి. ఏ చిన్న ఆందోళన కలిగినా మీ తల్లిదండ్రులతో లేదా ఆత్మీయులతో పంచుకోండి. ప్రతికూల ఫలితాలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొని ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను" అంటూ సజ్జనార్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు హితవు పలికారు.

# ప్రజల దృష్టి మళ్లించి నగదు కాజేస్తున్న అంతర్రాష్ట్ర నేరస్థుడు అరెస్టు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 29 (పీపుల్స్ న్యూస్):** ఏటీఎం కేంద్రాల వద్ద అమాయక ప్రజల దృష్టి మళ్లించి, నగదు కాజేస్తున్న ఒక ప్రమాదకరమైన అంతర్రాష్ట్ర నేరస్థుడిని ఖైరతాబాద్ జోన్ పరిధిలోని సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. వివరాల ప్రకారం...... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా , రాజోలు మండలం, రుద్రవారి మెరక గ్రామానికి చెందిన ఇంటిపల్లి రామారావు (అలియాస్ శ్రీరామ్ అలియాస్ రాము( 31) జూబ్లీ బస్ స్టేషన్ డార్మిటరీలో నివాసం ఉంటున్నాడు. అయితే నిందితుడు ప్రధానంగా ఎస్బీఐ ఏటీఎంక్యాష్ డిపాజిట్ మెషీన్ల వద్దకు వచ్చే అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటాడు. నగదు డిపాజిట్ చేయడానికి వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడి వారి నమ్మకాన్ని చూరగొంటాడు. మెషీన్‌లో సమస్య ఉందని నమ్మించి, తన వద్ద ఉన్న యాప్ ద్వారా వారికి ఎన్టీఎఫ్టీ చేస్తానని, ఆ నగదును తనకు ఇవ్వమని కోరతాడు. బాధితులకు నకిలీ లావాదేవీల సందేశాలను చూపి, నగదు జమ కావడానికి అరగంట సమయం



పడుతుందని నమ్మించి, వారి వద్ద నుండి నగదు తీసుకుని అక్కడి నుండి పరారయ్యాడు. గత ఏప్రిల్ 22న సికింద్రాబాద్‌కు చెందిన ఏ. సునీత అనే మహిళ కోటిలోని ఎస్బీఐ ఏటీఎం వద్ద రూ. 1,00,000 డిపాజిట్ చేయడానికి వెళ్లగా, సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడలేదు. అప్పుడు నిందితుడు ఆమెను కలిసి, తాను ఎన్టీఎఫ్టీ చేస్తానని నమ్మించి నకిలీ సందేశం చూపాడు. అనుమానం వచ్చిన ఆమె నిందితుడిని తన షాపుకు తీసుకువెళ్లగా, అతను తన గుర్తింపు కార్డుల వివరాలు (ఆధార్ కార్డు శినమోదు చేయబడిందిరి) పంపి అక్కడి నుండి తప్పించుకున్నాడు. సాయంత్రం వరకు నగదు జమ కాకపోవడంతో ఆమె సుల్తాన్ బజార్ పోలీసులను ఆశ్రయించారు. ఖైరతాబాద్ జోన్ డీసీపీ ఆదేశాల మేరకు, సుల్తాన్ బజార్ ఏసీపీ ఎం. మత్తయ్య పర్యవేక్షణలో.. ఇన్‌స్పెక్టర్ జి. నరేష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. ధర్మారావు, డీఎస్ఐ డి. వేణు బృందం సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని గుర్తించారు.

ఏప్రిల్ 28న నారాయణగూడ ఫ్లైఓవర్ సమీపంలోని ఇండియన్ బ్యాంక్ ఏటీఎం వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నేరానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లు, నిందితుడి బ్యాంక్ ఖాతాలోని రూ. 2,40,000/- నగదును పోలీసులు స్తంభింప ేజేశారు. నిందితుడు ఇప్పటివరకు రాజమండ్రి, మలక్‌పేట్, జీడిమెట్ల, బోయిన్‌పల్లి, కరీంనగర్, మియాపూర్ , సుల్తాన్ బజార్‌లలో 8 ప్రధాన నేరాలు చేసినట్లు అంగీకరించాడు. అంతేకాకుండా, 2018 నుండి 2025 మధ్య కాలంలో సుమారు 73 సార్లు ప్రజల దృష్టి మళ్లించి నగదు కాజేసినట్లు ఒప్పుకున్నాడు. గతంలో ఇతనిపై కూకట్‌పల్లి, సుల్తాన్ బజార్ , మధురానగర్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఏటీఎం కేంద్రాల వద్ద తెలియని వ్యక్తులకు నగదు చేతికి ఇవ్వవద్దని, మీ తరపున నగదు బదిలీ చేస్తామనే వారిని నమ్మవద్దన్నారు. బ్యాంక్ లావాదేవీలను మీ అధికారిక మొబైల్ యాప్ లేదా బ్యాంక్ మెసేజ్ ద్వారా మాత్రమే ధృవీకరించుకోవాలన్నారు. అపరిచితులకు మీ బ్యాంక్ వివరాలు, మొబైల్ నంబర్ ఇవ్వవద్దన్నారు. అత్యవసర స్థితిలో 'డయల్ 100' కు కాల్ చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.

# బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కమిటీలన్నీ రద్దు.




**హైదరాబాద్** :బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కమిటీలు అన్నీ రద్దయ్యాయి. రాష్ట్ర కమిటీ మినహా అన్ని కమిటీలను రద్దు చేయాలని పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయం మేరకు ఎన్ఆర్ఐ కమిటీలను రద్దు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నామని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల వెల్లడించారు. త్వరలోనే బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించన ున్నట్లు తెలిపారు. కొత్త సభ్యత్వ ప్రతిపాదికన, పద్ధతిగా, వ్యవస్థీకృతంగా కొత్త కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మార్పుల దశలో అన్ని కమిటీల సభ్యులు, మద్దతుదారులు సహకరించి పార్టీ నాయకత్వం, దాని దూరదృష్టికి తమ మద్దతు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో భూముల విలువ పెంపు.. ముందుగా 20 శాతం, సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్** :తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను పెంచే ప్రక్రియను సర్కార్ వేగవంతం చేస్తోంది. అయితే ప్రజలపై ఒకేసారి ఆర్థిక భారం పడకుండా ఉండాలని ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణ్యం ఇచ్చిన సూచనల మేరకు.. ఈ పెంపును దశలవారీగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీని ప్రకారం.. తొలి విడతలో సగటున 20 శాతం మేర విలువల పెంపును అమలు చేసే అవకాశం ఉంది. ఆ తర్వాత మార్కెట్ పరిస్థితులను బట్టి రెండు, మూడు విడతల్లో మిగిలిన పెంపును చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు పరిధిలో రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా శాస్త్రీయంగా భూముల మార్కెట్ విలువలను సవరించాలని సర్కార్ భావిస్తోంది. అరవింద్ సుబ్రహ్మణ్యం బృందం అధ్యయనం తెలంగాణలో భూముల మార్కెట్ విలువలపై లోతైన అధ్యయనం చేసేందుకు అరవింద్ సుబ్రహ్మణ్యం బృందం రంగంలోకి దిగింది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో ప్రాథమిక చర్చలు జరిపిన ఈ బృందం.. మే 10వ తేదీ తర్వాత తుది నివేదికను సమర్పించనుంది. ఈ నివేదిక అందిన తర్వాతే భూముల మార్కెట్ విలువల పెంపుపై స్పష్టత రానుంది. అయితే, అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా రికార్డుల సేకరణలో జాప్యం జరుగుతోందని తద్వారా కొత్త విలువల అమలుకు కనీసం మరో రెండు నెలల సమయం పట్టవచ్చునని తెలుస్తోంది. భూముల విలువల పెంపు వ్యవహారం ప్రభుత్వంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మే మొదటి వారం నుంచే కొత్త విలువలు అమలులోకి వస్తాయని ప్రకటించారు. దీనిపపై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. తన శాఖకు సంబంధించిన కీలక నిర్ణయాలను తన దృష్టికి తీసుకురాకుండా ఏకపక్షంగా ప్రకటించటం ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సమీక్ష కోసం వచ్చిన అధికారులను మంత్రి కలవకపోవడం, ఈ అంతర్గత విభేదాలకు నిదర్శనంగా నిలుస్తున్నట్లు తెలిసింది.

## 14 బ్రాంచ్‌లలో అగ్రస్థానంలో నిలిచిన శ్రీనిధి స్కూల్ -- ప్రగతినగర్ శాఖ

## 583 మార్కులతో అద్భుత ఫలితం

# 100% ఉత్తీర్ణత




బుధవారం ప్రకటించిన ఎస్సెస్సీ ఫలితాలలో శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన 14 బ్రాంచ్‌లలో శ్రీనిధి స్కూల్, ప్రగతినగర్ శాఖ అత్యుత్తమ ఫలితాన్ని సాధించింది. ఈ శాఖ 100% ఉత్తీర్ణతను నమోదు చేసి విశిష్టతను చాటుకుంది. ఈ శాఖలో కె. లాస్య ప్రియ 583 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచినది. ఆమె తరువాత జి. లోషిత 582 మార్కులు, ఎన్. మేఘన 576 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.

ఈ విజయానికి విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల యొక్క బలమైన విద్యా విధానం మరియు ప్రోత్సాహక వాతావరణం ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలు టి. శాలిని గారు ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమిష్టి కృషి వల్లే ఈ గొప్ప విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ప్రతిభను కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ డా. నల్లపాటి వెంకటేశ్వరరావు గారు, ఛైర్‌పర్సన్ శ్రీమతి నల్లపాటి రాజేశ్వరి గారు, డైరెక్టర్ శ్రీ నల్లపాటి సాయినాథ్ నాయుడు గారు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయంతో శ్రీనిధి స్కూల్, ప్రగతినగర్ శాఖ తన ప్రతిష్టను మరింతగా నిలబెట్టుకుంటూ, ఇతర శాఖలకు ప్రేరణగా నిలుస్తోంది.

## గంగా ఎక్స్‌ప్రెస్‌వే యూపీ అభివృద్ధికి కొత్త జీవన రేఖ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** భారత ప్రధాని నరేంద్ర మోదీ 594 కిలోమీటర్ల పొడవైన 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆధిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గంగా మాత ఆశీర్వాదంతో ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ సాకారమైందని అన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్‌వేను యూపీ అభివృద్ధికి కొత్త జీవన రేఖగా ఆయన అభివర్ణించారు. పశ్చిమ బెంగాల్‌లో భారీ ఆధిక్యంతో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాగా, సుమారు 36,230 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం జరిగింది. భారతదేశపు అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టులలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే కూడా ఒకటి. ఉత్తరప్రదేశ్‌లో అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే ఇదే కావటం విశేషం. గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఆరు లైన్‌ల యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్. 8 లైన్ల వరకు విస్తరించుకునే అవకాశం ఉంది. 12 జిల్లాల గుండా.. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్ వరకు ఈ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించి ఉంది. ఇది కేవలం ఒక రహదారిగానే కాకుండా.. పారిశ్రామిక, లాజిస్టిక్స్, అభివృద్ధి కారిడార్‌గా పనిచేయాలనే భారీ లక్ష్యంతో రూపొందించబడింది.గంగా ఎక్స్‌ప్రెస్‌వేలోని నాలుగు సెక్షన్లలో మూడింటిని అదానీ గ్రూప్ నిర్మించింది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే కారణంగా మీరట్, ప్రయాగ్‌రాజ్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. మీరట్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ప్రయాణించాలంటే.. 11-12 గంటల సమయం పడుతోంది. గంగా ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం 6 గంటలకు తగ్గుతుంది.

## బంగాల్ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్‌కు పాల్పడాలని చూస్తోంది : మమతా సంచలన ఆరోపణలు

**బంగాల్:**బంగాల్‌లో జరుగుతున్న రెండో దశ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార టీఎంసీ, బీజేపీల మధ్య తీవ్రమైన రాజకీయ పోరు కొనసాగుతోంది. కేంద్ర బలగాలు, పోలీసు పరిశీలకులు, ఎన్నికల అధికారుల సాయంతో బంగాల్ ఎన్నికల్లో బీజేపీ "రిగ్గింగ్"కు పాల్పడాలని చూస్తోందని ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. బంగాల్‌లో రెండో దశ పోలింగ్ కొనసాగుతున్న క్రమంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా మమతా బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని మండిపడ్డారు. తమ పార్టీ యువజన అధ్యక్షుడిని అదుపులోకి తీసుకుని తర్వాత వదిలేశారని చెప్పారు. ఓ కౌన్సిలర్ కుటుంబసభ్యులను బెదిరించారని ఆరోపించారు.స్థానిక టీఎంసీ నేతలను భయాందోళనలకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో, మమతా బెనర్జీ చక్రాబేరియాలోని వార్డు నంబర్ 70 పోలింగ్ కేంద్రం బయట కూర్చున్నారు. ఆ తర్వాత పలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు. మమతా బెనర్జీ వ్యాఖ్యలకు ప్రతిపక్ష నేత, బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఫ్రస్ట్రేషన్‌లో ఇలా మాట్లాడుతున్నారని, ఎన్నికల వేళ మమతా బెనర్జీకి సంబంధించిన పోలీసుల స్థానంలో కేంద్ర బలగాలు రావడంతో భయపడుతున్నారని విమర్శించారు. చక్రాబేరియాలో ఒకే పోలింగ్ బూత్ ప్రాంతానికి మమతా బెనర్జీ,



సువేందు అధికారి వచ్చినప్పటికీ ఇద్దరూ నేరుగా ఎదురుపడలేదు. మీడియా ద్వారా పరస్పరం విమర్శలు చేసుకున్నారు.పోలింగ్ బటన్‌పై టేప్ వేశారు!మరోవైపు, డైమండ్? హార్బర్? నియోజకవర్గం పరిధిలోని పలు పోలింగ్? కేంద్రాల్లో తమ పార్టీకి ఓటు వేయకుండా అడ్డుకున్నారంటూ బీజేపీ నేత అమిత్ మాలవ్య ఆరోపించారు. పలు బూతుల్లో బీజేపీ అభ్యర్థిని ఎన్నుకోకుండా టేపుతో అడ్డుకున్నారని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి పోలింగ్ నిర్వహించాలని డిమాండ్‌చేశారు. అయితే, అమిత్? మాలవ్య ఆరోపణలపై ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. ఏదైనా బటన్‌పై టేపు అతికించినట్లు నివేదికలు వస్తే, వాటిని సరిచూసి నమోదు చేసుకోవాలని బంగాల్ ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఒకవేళ అది నిజమని తేలితే, ఆ పోలింగ్ కేంద్రాల్లో తిరిగి పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రధాని రాజీనామా చేయాలి!ఇదిలా ఉండగా, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ చేతిలో బీజేపీ ఓడిపోతే రాజీనామా చేయాలని తృణమూల్ కాంగ్రెస్ (ఎంపీ) సభ్యుడు డెరెక్ ఓబ్రియెన్ ప్రధాని మోదీకి సవాలు విసిరారు. ఒక వీడియో సందేశంలో ఓబ్రియన్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాల్లో మోదీ తనను తాను బీజేపీ ముఖచిత్రంగా ప్రకటించుకున్నారని, ఈ సవాలును స్వీకరించాలని తెలిపారు." బంగాల్ లోని మొత్తం 294 స్థానాల్లో మీరే అభ్యర్థి అని మీ అంతట మీరే ప్రకటించుకున్నారు. గొప్ప గొప్ప మాటలు చెప్పడం ఆపి, ఈ సవాలును స్వీకరించండి. మే 4న ఎన్నికల ఫలితాల్లో బెంగాల్‌లో మమతా బెనర్జీ, టీఎంసీ గెలిచినప్పుడు, ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండండి" అని ఆ టీఎంసీ ఎంపీ అన్నారు.బంగాల్‌లో ఎన్నికలు- పలు చోట్ల ఘర్షణలుమరోవైపు, బంగాల్‌లో ఓటింగ్ ప్రక్రియ మొదలైన కాసేపటికే పలు చోట్ల ఘర్షణలు చెలరేగాయి. హింస, ఆస్తుల ధ్వంసం వంటి ఘటనలు జరిగాయి. ప్రధానంగా చాప్రా, శాంతిపుర్, నిమ్తలా, భాంగర్ తదితర ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరిగినట్లు పోలీసులు ధ్రువీకరించారు. చాప్రాలో ఉన్న బూత్ నంబర్ 53లో బీజేపీ ఏజెంట్ మోషారెఫ్ మీర్‌పై దాడి జరిగింది. వెంటనే అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అధికార టీఎంసీకి చెందిన దుండగులు తమ పోలింగ్ ఏజెంట్‌పై దాడి చేశారని బీజేపీ నేతలు ఆరోపించారు. మాక్ పోల్ ప్రారంభమైన తర్వాత టీఎంసీ మద్దతుదారులు తమ ఏజెంట్‌ను అడ్డుకుని, తలపై కొట్టడంతో అతనికి గాయాలయ్యాయని పేర్కొన్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.సుమారు 16 మంది టీఎంసీ మద్దతుదారులు బాధితుడిపైకి దూసుకువచ్చారని, వారిలో ఒకరి వద్ద తుపాకీ కూడా ఉందని బీజేపీ నేతలు ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను టీఎంసీ ఖండించింది. అటు హావ్‌డా జిల్లా బల్లి ప్రాంతంలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించింది. దీని వల్ల అక్కడున్న వారి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, అది కాస్తా ఘర్షణకు దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. ఘర్షణను అదుపు చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఓటింగ్ సందర్భంగా హుగ్లీ జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. నకిలీ పోలింగ్ ఏజెంట్లను నియమించారన్న ఆరోపణలతో ఎంపీ, ×ాఖీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. పోలీసులు చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

## ఉత్తర భారతదేశ నాస్తికుడు శబరిమల ఆలయంలోకి ప్రవేశ హక్కును ఎలా పొందగలడు : సుప్రీంకోర్టు

**శబరిమల :**ఉత్తర భారతదేశంలోని నాస్తికుడు శబరిమల ఆలయంలోకి ప్రవేశ హక్కును ఎలా పొంద గలడని సుప్రీంకోర్టు బుధవారం ప్రశ్నించింది. ఆలయ ప్రవేశ హక్కుకు సంబంధించిన అంశంపై నిర్ణయం తీసుకునేటప్పుడు, ఆ హక్కును కోరుతున్నది భక్తుడా లేదా నాస్తికుడా అనే విషయాన్ని కూడా పరిశీలించాల్సి ఉంటుందని చెప్పింది. కేరళలోని శబరిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా తొమ్మిది మందితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మాసనంలో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్‌లు బి.వి. నాగారత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్?, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్, జస్టిస్? ప్రసన్న బి. వరలే, జస్టిస్ ఆర్. మహాదేవన్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ ఉన్నారు.2018 నాటి సుప్రీం తీర్పును సమర్థిస్తున్న బిందు అమ్మిని, కనకదుర్గ అనే ఇద్దరు మహిళల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఇందిరా



జైసింగ్, పిటిషనర్లలో ఒకరు షెడ్యూల్డ్ కులానికి చెందిన మహిళ అని, ఆమెను ఆలయ సందర్శన నుంచి నిరోధించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 (అంటరానితనం నిర్మూలన)ను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు. కులరహిత హిందువులు శబరిమలలోకి ప్రవేశించవచ్చని, కానీ మహిళలు ప్రవేశించలేరని చెబుతున్నారని వాదించారు. కానీ, ఆర్టికల్ 17 కారణంగా కులంతో సంబంధం లేకుండా పురుషులందరూ ప్రవేశించవచ్చని ఆమె కోర్టుకు చెప్పారు. పిటిషన్?దారులు షెడ్యూల్డ్ కులానికి చెందినది కావడం వల్ల నిరోధించలేదని, కానీ ఆమె 10 నుంచి 50 సంవత్సరాల వయస్సు వర్గానికి చెందినది కావడం వల్లే అడ్డుకున్నారని విన్నవించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(1) ప్రకారం ఒక ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. 2018 నాటి తీర్పు వెలువడిన తర్వాతే ఇద్దరు మహిళలు ఆలయానికి వెళ్లారని ఆమె గుర్తు చేశారు.'వారు బయటకు వచ్చినప్పుడు, కొందరు సంఘ్ నాయకులు 'శుద్ధీకరణ' (పవిత్రీకరణ) గురించి మాట్లాడారు. నేను ఈ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశాను. ఆ సమయంలో తీర్పు పూర్తి స్థాయిలో అమలులో ఉంది. ఆలయం పైకి ఎక్కి 'దర్శనం' చేసుకోగలిగిన ఇద్దరు మహిళలు వీరే. అప్పటి నుంచి మరెవరూ దీనిని సాధించలేదు ఎందుకు? ఎందుకంటే ప్రభుత్వం వారికి సహకరించలేదు. పైకి వెళ్లడానికి రక్షణ కల్పించడానికి వారు నిరాకరించారు. నేను ఈ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసి, అందులో ఆ మహిళలు ఎవరు, వారు భక్తులేనా, వారు ఏ రాష్ట్రానికి చెందినవారు అనే విషయాలతో సహా అన్ని వాస్తవాలను రికార్డులో ఉంచాను" అని న్యాయవాది జైసింగ్? తెలిపారు. ఈ క్రమంలోనే స్పందించిన న్యాయమూర్తి జస్టిస్? బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ హక్కును ఎవరు కోరుతున్నారు? ఒక భక్తురాలు ఈ హక్కును కోరుతున్నారా? లేక ఎవరి ప్రేరణతోనో ఒక భక్తురాలు కాని వ్యక్తి దీనిని కోరుతున్నారా? ఈ ఆలయంతో ఎటువంటి సంబంధం లేని ఒక వ్యక్తి ఉత్తర భారతదేశంలో ఎక్కడో ఉన్నారు. ఈ ఆలయం దక్షిణ భారతదేశంలో ఉంది. ఇలాంటి సమయంలో ప్రవేశ హక్కును కోరడం అనే అంశాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది" అని అన్నారు.2018 సెప్టెంబర్లో 4:1 మెజారిటీ తీర్పుతో 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు శబరిమల అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించకుండా నిరోధిస్తున్న నిషేధాన్ని సుప్రీం కోర్టు ఎత్తివేసింది. శతాబ్దాల నాటి ఈ హిందూ మత ఆచారం చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం అని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.

## రీజెన్సీ సెరామిక్స్ వ్యవస్థాపకుడు జీఎన్ నాయుడు కన్నుమూత



**యానాం, ఏప్రిల్ 29:** ప్రముఖ పారిశ్రామికవేత్త, యానాం రీజెన్సీ గ్రూపు ఆఫ్ కంపెనీస్ అధినేత డాక్టర్ జీఎన్ నాయుడు(87) కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. 1983లో రీజెన్సీ సెరామిక్స్‌ను జీఎన్ నాయుడు ప్రారంభించారు. 2012లో మూతపడిన రీజెన్సీ సెరామిక్స్..యానాంలోని రీజెన్సీ సెరామిక్స్ కంపెనీలో గతంలో భారీ విధ్వంసం చోటు చేసుకుంది. 2012 జనవరిలో కార్మికులు తమ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఆ సమయంలో కార్మిక సంఘం నాయకుడి మృతితో మిగతా కార్మికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ప్లాంట్‌లోకి ప్రవేశించి పెను విధ్వంసం సృష్టించారు. పరిశ్రమలోని వాహనాలు, యంత్రాలకు నిప్పు పెట్టి ధ్వంసం చేశారు. కంపెనీ రికార్డులను తగలబెట్టారు. ఈ ఘటనలో రీజెన్సీ కంపెనీ ప్రెసిడెంట్ కేసీ చంద్రశేఖర్ ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసాత్మక ఘటన కారణంగా రీజెన్సీ సెరామిక్స్ కంపెనీ లాకౌట్ ప్రకటించింది. దాదాపు దశాబ్దం పాటు మూతపడిన ఈ కంపెనీని 2024లో తిరిగి పునరుద్ధరించారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో 397 కోట్ల స్కామ్

**చెన్నై:** మద్రాసు హైకోర్టుకీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో జరిగిన 397 కోట్ల కుంభకోణం గురించి దర్యాప్తు చేపట్టాలని సీబీఐని ఆదేశించింది. విద్యుత్తు శాఖ మంత్రిగా వీ సెంథిల్‌బాలాజీ ఉన్న సమయంలో ఈ స్కామ్ జరిగింది. అయితే దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, సీబీఐకి అన్ని రికార్డులు, డాక్యుమెంట్లను అందజేయాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది.



ఈ కేసు విచారణకు సిట్ వేయాలని అరప్పోర్ ఇయ్యక్కమ్ ఓ పిటీషన్ వేశారు. ఇక ఈ కేసులో సీబీఐ దర్యాప్తు జరగాలని అన్నాడీఎంకే అడ్వకేట్లు డిమాండ్ చేశారు.2021 నుంచి 2023 వరకు విద్యుత్తుశాఖ మంత్రిగా సెంథిల్‌బాలాజీ ఉన్నారు. ఆ సమయంలో 45 వేల ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేశారు. కానీ సుమారు 397 కోట్ల నష్టం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ స్కామ్ గురించి దర్యాప్తు చేపట్టాలని మద్రాసుహైకోర్టు సీబీఐని కోరింది. చీఫ్ జస్టిస్ ఎస్ఏ ధర్మాధికారి, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఈ కేసులో ఆదేశాలు ఇచ్చింది.రాష్ట్ర సర్కారు అన్ని రకాలుగా సీబీఐకి సహకరించాలని తన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. ఇన్వెస్టిగేషన్ ఇంచార్జీ ఆఫీసర్‌కు అన్ని ఫైళ్లను ట్రాన్స్‌ఫర్ చేయాలని డీవీఏసీని కోర్టు ఆదేశించింది.

## సువేందును చుట్టుముట్టిన టీఎంసీ మద్దతుదారులు.. స్వల్ప లాఠీచార్జి

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ఏడు జిల్లాల్లోని 142 నియోజకవర్గాల్లో చురుకుగా జరుగుతోంది. బెంగాల్ ప్రతిపక్ష నేత, భవానీపూర్ బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఎన్నికల ఏర్పాట్లు తనిఖీ చేసేందుకు బుధవారం ఒక పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నప్పుడు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. టీఎంసీ మద్దతుదారులు అక్కడకు చేరుకుని 'జై బెంగాల్' నినాదాలు చేశారు. కొద్దిసేపటికే వారంతా సువేందును చుట్టుముట్టడంతో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. దీంతో స్థానిక పోలీసులు, సీఆర్‌పీఎఫ్ వెంటనే జోక్యం చేసుకుని స్వల్పంగా లాఠీచార్జి జరిపి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.వాళ్లు బంగ్లాదేశ్



ముస్లింలు: సువేందుకాగా, పోలింగ్ బూత్ వద్ద తనను ముందుకు కదలకుండా చుట్టుముట్టిన వాళ్లంతా బంగ్లాదేశ్ ముస్లింలని సువేందు తెలిపారు. వాళ్లంతా భయంతో వణుకుతున్నారని, మమత బెనర్జీ చిత్తుగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. పోలింగ్ బూత్ వద్ద తలెత్తిన ఉద్రిక్తతను వెంటనే అదుపులోకి తెచ్చామని, ఎలాంటి అవంతారాలు లేకుండా అన్ని నియోజకవర్గాల్లోనూ పోలింగ్ చురుకుగా, ప్రశాంతంగా జరుగుతోందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నానికే భారీగా పోలింగ్ కాగా, మధ్యహ్నం ఒంటిగంట ప్రాంతానికి 61.11 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ ముగియడానికి మరో కొద్ది గంటలు ఉండటంతో పోలింగ్ శాతం భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పోలింగ్ ప్రక్రియలో తృణమూల్ కాంగ్రెస్ అక్రమాలకు పాల్పడుతోందని బీజేపీ ఆరోపించగా, బీజేపీ రిగ్గింగ్‌కు పాల్పడుతోందంటూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపణలు చేశారు. కేంద్ర బలగాలు టీఎంసీ కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి ఓటర్లను భయపెడుతున్నారని, ఎన్నికల సంఘం పరిశీలకులు రెచ్చిపోతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కాగా, అభిషేక్ బెనర్జీ నియోజకవర్గమైన డైమండ్ హార్బర్ పరిధిలోని ఫాల్టాలో పలు పోలింగ్ కేంద్రాల్లో బీజేపీ గుర్తుపై టేపు అతికించినట్టు బీజేపీ మీడియా ఇన్‌చార్జి అమిత్ మాలవీయ ఆరోపించారు.

## లండన్‌లోని ఇరాన్ ఎంబసీ వివాదాస్పద పిలుపు.. బ్రిటన్ తీవ్ర ఆగ్రహం

**బ్రిటన్ :**రాజధాని లండన్ వేదికగా ఇరాన్ రాయబార కార్యాలయం చేసిన ఒక ప్రకటన ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతోంది. బ్రిటన్‌లో నివసిస్తున్న ఇరానియన్లు తమ మాతృభూమి కోసం "ప్రాణత్యాగానికి సిద్ధం కావాలి" అంటూ ఎంబసీ ఇచ్చిన పిలుపుపై యూకే ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య దౌత్య పరమైన ఉద్రిక్తతలకు దారితీసింది.'జాన్ ఫదా' పేరిట వివాదాస్పద ప్రచారంలండన్‌లోని ఇరాన్ ఎంబసీ తన అధికారిక టెలిగ్రామ్ ఛానల్‌లో "జాన్ ఫదా" అనే ప్రచారాన్ని ప్రారంభించింది. జాన్ ఫదా



అంటే భక్తి, ప్రాణత్యాగం అనే అర్థాలు వస్తాయి. "శత్రువుకు దేశాన్ని అప్పగించే కంటే.. యుద్ధంలో మనమందరం ప్రాణ త్యాగం చేద్దాం" అని ఆ సందేశంలో పేర్కొన్నారు. ఇరాన్ ధైర్యవంతులైన బిడ్డలు ఈ ప్రచారంలో నమోదు చేసుకుని, తమ దేశ గౌరవాన్ని కాపాడాలని ఎంబసీ కోరింది. అయితే బ్రిటన్ గడ్డపై ఉంటూ.. అక్కడి నివాసితులను వీర మరణానికి సిద్ధం కావాలని కోరడం దౌత్య నిబంధనలకు విరుద్ధమని బ్రిటన్ అధికారులు మండిపడుతున్నారుఈ పరిణామంపై బ్రిటన్ విదేశాంగ శాఖ (ఎఫ్‌సీడీఓ) అత్యంత కఠినంగా వ్యవహరించింది. ఇరాన్ రాయబారి సయ్యద్ అలీ మూసవీకి వెంటనే సమన్లు జారీ చేసి వివరణ కోరింది. ఈ విధమైన సందేశాలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఇవి ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయని బ్రిటన్ స్పష్టం చేసింది.

## అమెరికా సర్కారు సంచలన నిర్ణయం




**అమెరికా:** ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోతో ఉన్న పాస్‌పోర్టులను త్వరలో విడుదల చేయాలని నిర్ణయించింది. అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకలకు గుర్తుగా పరిమిత సంఖ్యలో వీటిని రూపొందించనున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చాయి. తాజాగా అమెరికా విదేశాంగశాఖఈ విషయాన్ని ధ్రువీకరించింది.కాగా జూలైలో అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకలు జరుగనున్నాయి. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా రూపొందించిన యూఎస్ పాస్‌పోర్టులు సన్నద్ధమవుతున్నది. అయితే ఈ పాస్‌పోర్టులు పరిమిత సంఖ్యలో ఉండనున్నాయని విదేశాంగశాఖ ప్రతినిధి టామీ పిగాట్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ పాస్‌పోర్టులకు ఎలాంటి అదనపు రుసుము ఉండదని విదేశాంగ వర్గాలు వెల్లడించాయి. పాస్‌పోర్టులు విడుదల చేయనున్న విషయాన్ని వైట్‌హౌస్ కూడా ఎక్స్ వేదికగా ధ్రువీకరించింది.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహాలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే

వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.



**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్ధ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్థం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్ధం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణ అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్మాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్ధుడైన తన శిష్యుడు భైరవనాథుణ్ణి పంపాడు. భైరవ నాథుడు చాటుగా వైష్ణనిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాధుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేధించసాగాడు.

**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్థిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# అందానికి 'పసుపు' నూనె - చర్మం తాజాగా ఉండటంతో పాటు మొటిమలు పోతాయట!

సౌందర్య పోషణలో పసుపు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో ఆ ప్రయోజనాలు ఏంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం! చర్మం తాజాగా : కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్?లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ని ఒక చుక్క వేసి బాగా కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మసాజ్? చేసుకోవాలని చెబుతున్నారు. ఇలా రోజూ రాత్రి పడుకొనే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందని తెలియజేస్తున్నారు. పసుపు, ఆలివ్ నూనెను కలిపి వాడటం వలన మరింత యాంటీ ఇన్?ఫ్లమేటరీ ప్రభావం ఉంటుందని ప్రచురించింది.మొటిమల నుంచి : పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయంటున్నారు సౌందర్య నిపుణులు. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయని పేర్కొంటున్నారు. 'ఆ విషయాలే' క్షణికావేశానికి కారణాలని తెలుసా? - నియంత్రణకు నిపుణులు చెప్తున్న టిప్స్!వృద్ధాప్య ఛాయలకు చెక్ : ఈ ఎసెన్షియల్ ఆయిల్?లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు



చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలని చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్న చోట మృదువుగా రుద్దుకోవాలని పేర్కొంటున్నారు. ఈ టిప్స్?ను రోజూ రాత్రి పడుకొనే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.ఈ జాగ్రత్తలు : పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.ఈ నూనెగా నేరుగా చర్మం లేదా జుట్టుకు రాసుకోకూడదట. కొబ్బరి, బాదం, జొజోబా వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలంటున్నారు నిపుణులు.అలాగే దీన్ని వీలైనంత తక్కువ మోతాదులోనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుందని పేర్కొంటున్నారు. కాబట్టి, ఎండలోకి వెళ్లే వారు తప్పనిసరిగా సన్?స్క్రీన్ రాసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.

నిపుణుల సలహా మేరకే : ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిదట. అలాగే, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇది అన్ని చర్మతత్వాల వారికి సరిపడక పోవచ్చని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# దేశంలోనే ఎత్తైన ఏకశిలా గణపతి- ఆవంచలో కొండంత వినాయకుడి మహిమ!




జడ్చర్ల సమీపంలో దేశంలోనే ఎత్తైన ఏకశిలా గణపతి విగ్రహం ఉన్న ఆవంచ గణపతి ఆలయం తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో ఉంది. 12వ శతాబ్దానికి చెందిన ఈ గణపతి క్షేత్రం దేశంలోనే అతిపెద్ద ఏకశిలా గణపతి విగ్రహాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఈ కథనంలో ఈ ప్రసిద్ధ గణపతి క్షేత విశేషాలు తెలుసుకుందాం.

**ఆవంచ గణపతి క్షేత్రం ఎక్కడుంది?**

ఆవంచ గణపతి ఆలయం తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో ఉంది. పశ్చిమ చాళుక్యుల కాలం నాటి ఈ క్షేత్రం భక్తుల అభీష్టాలు నెరవేర్చే క్షేత్రంగా భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతోంది.

**ఆవంచ గణపతి చారిత్రక నేపథ్యం**

దేశంలోనే అతిపెద్ద ఏకశిలా గణపతి విగ్రహాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన ఆవంచ గణపతి 12వ శతాబ్దానికి చెందినదిగా ఆలయ చరిత్ర చెబుతోంది. పశ్చిమ చాళుక్యుల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ విగ్రహం దాదాపు 25, 30 అడుగుల ఎత్తుతో గంభీరంగా, పచ్చటి పొలాల మధ్య వెలసి ఉంటుంది.

**కొండంత స్వామి**

అడిగినంతనే అనుగ్రహించే దేవుడు విఘ్నేశ్వరుడు. ఒకచోట సిద్ధి వినాయకుడిగా, ఇంకోచోట లక్ష్మీ గణపతిగా, వేరేచోట లంబోదరుడిగా, ఇలా ఊరికో తీరుతో కొలువుదీరి భక్తుల కోర్కెలు నెరవేరుస్తుంటాడు. తెలంగాణలో గజవదనుడి ఆలయాలు అనేకం. స్వయంభువుగా వెలసిన గణపతి క్షేత్రాలు నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటాయి. అలాంటి వాటిలో ఒకటైన ఆవంచలో ఏకశిల వినాయకుడు కొండంత స్వామిగా ఖ్యాతి చెందాడు.

**మధ్యలో ఆగిన నిర్మాణం**

ఆవంచ గణపతికి గుండు గణపతిగా కూడా పేరు ఉంది. గుల్బర్గా రాజధానిగా పాలించిన పశ్చిమ చాణక్య రాజుల్లో ఒకడైన తైలంపుడు ఈ అరుదైన ఏకశిలా గణేశ్? విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ఈ విగ్రహం చెక్కుతున్న సమయం లోనే తైలంపుడి తండ్రి విక్రమాదిత్యుడు చనిపోయినందున ఆలయ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. అప్పటినుంచి ఈ భారీ విగ్రహం ఎండకి ఎండుతూ వానకు తడుస్తూ ఆరుబయటే ఉంటుంది. ప్రస్తుతం కర్ణాటకలోని గుల్బర్గా జిల్లాగా పిలుస్తున్న ప్రాంతం అప్పట్లో బాదామి రాజ్యంగా ఉండేది.

**ఐశ్వర్య గణపతి**

చాలా ఏళ్ల క్రితం ఈ విగ్రహం గురించి తెలుసుకున్న కొందరు చరిత్రకారులు, ఈ వినాయకుడిని వెలుగులోకి తీసుకొచ్చారు. హైదరాబాద్‌కు చెందిన కొందరు భక్తులు మందిర నిర్మాణం కోసం ముందుకొచ్చారు. ఈ భారీ గణపతికి ఐశ్వర్య గణపతిగా నామకరణం చేశారు. మందిర నిర్మాణ నమూనాలను కూడా రూపొందించారు.

**ఆలయ నిర్మాణానికి భారీ ప్రణాళిక**

మూడేళ్ల క్రితం పుణె కేంద్రంగా కార్యకలపాలు సాగిస్తున్న ఓ ట్రస్ట్ కూడా ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చింది. ప్రధాన మందిరంతో పాటు, గుడి చుట్టూ 28 మందిరాలు నిర్మించాలని ప్రణాళికలు రచించాయి. అయితే అవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇక్కడ ఐశ్వర్య గణపతి ఆలయాన్ని నిర్మిస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

**ఎలా చేరుకోవాలి?**


జడ్చర్ల నుంచి సుమారు 18 కిలోమీటర్ల దూరంలో ఆవంచ గ్రామం ఉంది. జడ్చర్ల లేదా నాగర్‌కర్నూల్ నుంచి బస్సు లేదా సొంత వాహనాల ద్వారా ఆవంచ గణపతి దగ్గరకు సులభంగా చేరుకోవచ్చు. ఆలయం లేకపోయినా ఈ గణపతిని దర్శించడానికి వచ్చే భక్తులకు మాత్రం కొదువ లేదు. ఏది ఏమైనా మహిమాన్వితమైన ఈ గణపతిని దర్శిస్తే ఐశ్వర్యం సిద్ధిస్తుందని విశ్వాసం. త్వరలో ఇక్కడ ఆలయ నిర్మాణం జరగాలని కోరుకుందాం.

**గణేష్ మహారాజ్ కి జై!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు

# శివపూజకు ఉత్తమ సమయమిదే! - ఇలా పూజిస్తే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయట!

"మహాశివరాత్రి" హిందువుల అతి ముఖ్యమైన పండగలలో ఒకటి. ఈ పర్వదినం పరమ శివునికి ఎంతో ప్రీతికరమైన రోజు. అందుకే, ఈ పవిత్రమైన రోజున మహాశివుడిని నిష్టగా పూజిస్తే పాపాలన్నీ తొలగిపోయి, సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. అలాగే ఈ రోజున శివ భక్తులంతా ఉపవాసం ఉండడం, జాగారం చేయడంతో పాటు అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే, ఈ సంవత్సరం మహాశివరాత్రి ఫిబ్రవరి 15, ఆదివారం వస్తోంది. మరి, ఈ సందర్భంగా మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఎలాంటి నియమాలు పాటించాలి? శివపూజకు ఉత్తమ సమయం ఎప్పుడు? వంటి వివరాలను ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్‌కుమార్ ఈవిధంగా వివరిస్తున్నారు. మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటంటే? మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో బ్రహ్మదేవుడు, విష్ణుమూర్తి మధ్యలో పరమేశ్వ రుడు ఒక అగ్ని లింగంలా ఆవిర్భవించాడని శివపు రాణం చెబుతోంది. శివరాత్రి నాడు శివుడు లింగరూపంలో ఉద్భవించడం వెనుక ఉన్న సందేశమేమిటంటే, శరీరమనే చీకటిలో ఆత్మ అనే వెలుతురును అందరూ దర్శించు కోవడం. అంటే, ఆత్మే సాక్షాత్తూ భగవత్ స్వరూపమన్న సత్యాన్ని తెలుసుకోవడం. అందుకే, మహాశివరాత్రి నాడు అందరూ ఇంట్లో దీపం పెట్టిన తర్వాత "జ్వాలాయ నమః జ్వాల లింగాయ నమః, ఆత్మాయ నమః ఆత్మలింగాయ నమః, పరమాయ నమః పరమలింగాయ నమః" అనే ఈ మూడు మంత్రాలు తప్పకుండా జపించాలంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. ఇవి జపించడం ద్వారా శివానుగ్రహం త్వరగా కలుగుతుందం టున్నారు. అలాగే, మహాశివరాత్రి రోజు అందరూ కొన్ని నియమాలు పాటించాని చెబుత ్నారు.మహాశివరాత్రి నాడు పాటించాల్సిన నియమాలు :సూర్యోదయానికి ముందే నిద్ర లేచి తలస్నానం ఆచరించాలి. అలాగే, ఈరోజు కోపం తెచ్చుకోకూడదు. ప్రశాంతంగా ఉండాలి.స్త్రీ, పురుషులు ఎవరితో మాట్లాడినా శివ శివ అని పిలవాలి. భార్యాభర్తలిద్దరూ



మాట్లాడేటప్పుడు కూడా శివ శివ అంటూనే పిలుచుకోవాలి.మహాశివరాత్రి రోజు గురువును పూజించడం కూడా చాలా మంచిది. ఎందుకంటే శివపురాణంలో "షడ్ లింగ అర్చన" అని చెప్పారు. వాటిల్లో 'ఆకార లింగం' అని ఒకటి ఉంది. ఆకార లింగం అంటే, సాక్షాత్తూ గురువు శరీరమే అని శివపురాణం విద్యేశ్వరసంహితలో చెప్పారు. కాబట్టి, శివరాత్రి రోజు ఎవరైనా గురువు పాదాలకు నమస్కరించి, ఏమైనా పండ్లు సమర్పిస్తే, సాక్షాత్తూ శివుడికి నమస్కరించి, పండ్లు సమర్పించినట్లు అవుతుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. అలాగే, శివానుగ్రహం కలుగుతుందంటున్నా రు.అదేవిధంగా, ఈరోజు తప్పకుండా భస్మదారణ చేయాలి. ఈ భస్మాన్ని కూడా శివపురాణం విద్యేశ్వరసంహిత ప్రకారం పురుషులైతే తడి విభూతిని ధరించాలి. స్త్రీలు అయితే పొడి విభూతిని ధరించాలి. అలాగే, గృహస్థులు మోకాళ్ల పైభాగం వరకు మాత్రమే విభూతిని ధరించాలని చెబుతోంది శివపురా ణం. అందుకే, అందరూ శివరాత్రి నాడు నుదుటి భాగం, భుజాలు, నాభి ప్రాంతం ఇలా మోకాళ్ల పై భాగం వరకు విభూతి పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు.

మహాశివరాత్రి అందరూ తప్పకుండా పాటి ంచాల్సిన మరో నియమం ఉంది. అదేంటంటే, పండగ నాడు తెలుపు రంగు వస్త్రాలు ధరించడం, తెల్లని పుష్పాలతో శివ పూజ చేయడం ద్వారా పరమేశ్వరుని అనుగ్రహం త్వరగా పొందవచ్చంటున్నారు.అలాగే, నైవేద్యా లు కూడా తెల్లనివి సమర్పిస్తే శుభకరమం టున్నారు. అంటే, కొబ్బరి, కొబ్బరిఅన్నం, పాయసం వంటివి సమర్పించడం మంచిదంటు న్నారు.మహాశివరాత్రి స్పెషల్ : తెలంగాణలోని ఈ శైవక్షేత్రాల గురించి తెలుసా? - దర్శిస్తే ఎంతో పుణ్యంమహాశివుడిని ఎలా పూజించాలం టే?శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు పార్థివ లింగ పూజ చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుదంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. పార్థివ లింగ పూజ అంటే, మట్టితో చేసి శివలింగాన్ని పూజించడం. ఆవు నెయ్యి కలిపిన మట్టితో చేసిన శివలింగం అయితే ఇంకా చాలా మంచిదంటున్నారు.మట్టి శివలింగానికి అభిషేకం, పూజ పూర్తి అయ్యాక మరుసటి రోజు లేదా ఆ తర్వాత రోజు ఇలా ఎప్పుడైనా సరే మీకు వీలైనప్పుడు ఆ శివలింగాన్ని నదిలో లేదా పారే నీళ్లలో నిమజ్జనం చేయాలి. లేదా అభిషేకం చేస్తే శివానుగ్రహం తొందరగా లభిస్తుందని చెబుతు న్నారు. అలాగే, ఈ టైమ్?లో చేసే పూజలు అత్యంత శుభ ఫలితాలను ఇస్తాయంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్ కుమార్.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవ చ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.పార్వతీదేవి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం- ఎక్కడ

# శక్తి స్వరూపిణి స్త్రీ

స్త్రీ శక్తి ఏమిటో తెలుసా దోస్త్ ..
'సీతమ్మ'గా అగ్నిపరీక్షకు నిలవడం
'జానకమ్మ'గా వనవాసం చేయడం
'ద్రౌపది'గా అవమానం సహించడం
'ఉర్మిళ'గా ఏండ్లుగా ఎదురు చూడడం
'సావిత్రి'గా యముడిని ఎదిరించడం
'రుక్మిణి'గా పవిత్ర ప్రేమను చాటుకోవడం
'సరస్వతి'గా జ్ఞానోదయం చేయడం
'సత్యభామ'గా నరకాసుర వధ చేయడం
'దుర్గమ్మ'గా దుష్టశిక్షణ చేయడం
'భద్రకాళి'గా ధర్మరక్షణకు పూనుకోవడం
'సతీ'గా సర్వం త్యాగం చేయడం
'పార్వతి'గా తపస్సు చేయడం
'గౌరి'గా సౌభాగ్యాన్ని ప్రసాదించడం
'శబరి'గా నిష్కల్మష భక్తిని చాటడం
'మీరా'గా విష పరీక్షకు నిలవడం
'లక్ష్మి'గా స్వామి పాదాలు నొక్కడం
'మండోదరి'గా హితబోధ చేయడం
'అహల్య'గా శిలగా మారడం
'యశోద'గా కన్నయ్య లీలలు చూడడం
'భార్య'గా కష్టసుఖాలు అనుభవించడం
'ఆలి'గా కుటుంబాన్ని ఏకం చేయడం
'ఇల్లాలు'గా ఇంటి దీపంగా వెలగడం
అన్నింటి కన్న మిన్నగా నీకు జన్మనివ్వడం
'అమ్మ'గా సృష్టికి ప్రతిసృష్టి చేయడం !

మధుపాళీ

# శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం.



కరీంనగర్ : స్థానిక ముకరంపుర లో గల కరీంనగర్ ఐపీఎల్ విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100% ఫలితాలు సాధించారు.బెజ్జంకి తనిక్ష 584, సంటి లక్ష్మీ ప్రసన్న 581, బొద్దుల రిషిత్విక 575, సచ్వాణి ధ్రువ 574, హరీష్ రాఘవేంద్ర 573, మిద్దె తన్మై 570, ఇంకా 560–3, 550–6, 540–6, 530–6, 520–6, 510–3.వీరిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య గారు, ఏజీఎం శ్రీ ఎమ్ రాజు గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ ప్రవీణ్ గారు, ఐపీఎల్ ఇంచార్జ్ శ్రీ సోమేశ్వర్ గారు, ఏవో శ్రీ మనోహర్ రెడ్డి గారు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ రాంప్రసాద్ గారు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రిన్సిపాల్ కుమార్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల సమిష్టి కృషితో ఈ విజయం సాధించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు.

# టెన్త్ రిజల్ట్స్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆశ్రమ విద్యార్థినిల ప్రతిభ..



**కరీంనగర్ :** పట్టణం గాయత్రి నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆశ్రమ విద్యార్థినిలు ప్రతిభ కనపరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గజ సింగవరం గ్రామానికి చెందిన ఉమారెడ్డి నిశ్విత విద్యార్థిని ఆశ్రమంలో నివాసము అంటూ శ్రీ సరస్వతీ శిశు మందిర్లో 10వ తరగతి విద్యనాభ్యసించి 570 మార్కులతో స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. అలాగే ఆశ్రమంలో ఉంటూవిద్యను అభ్యసించిన శ్రీలక్ష్మి 562 మార్కులు, స్మైల్ శ్రీ 517 మార్కులు, ఆకాంక్ష 493 మార్కులు, వనజ 391 మార్కులు సాధించారు. ఈ పాఠశాల ఫస్ట్ ర్యాంక్ విద్యార్థిని ఉమా రెడ్డి నిశ్విత మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తాను సాధించిన ఈ విజయం పట్ల ఆనందంగా ఉందన్నారు. గజ సింగవరం వంటి చిన్న గ్రామం నుండి వచ్చి, ఆశ్రమంలో ఉంటూ చదువుకుంటున్న తనకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాసంస్థ అండగా నిలిచిందని, క్రమశిక్షణతో పాటు చదువుపై ఆసక్తిని పెంచిన నా గురువులకు, నాపై నమ్మకం ఉంచిన పెద్దలందరికీ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో బాగా చదువుకుని బ్యాంక్ మేనేజర్ కావాలన్నదే నా బలమైన సంకల్పం ఉందని,ఆ బాధ్యతాయుతమైన పదవిని చేపట్టి, నా తల్లిదండ్రులకు, నా గ్రామానికి , తనకు విద్యాబుద్ధులు నేర్పిన స్కూల్‌కు మంచి పేరు తీసుకువస్తాననీ ఉమా రెడ్డి నిశ్విత అన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు..

**సంగారెడ్డి :**జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంట్రాక్టు పద్ధతిన పాశమైలారంలోని (ఇస్నాపూర్ )ఎంవీస్ ఏసీయంఈ టెక్నాలజీస్ కంపెనీలో వివిధ క్యాటగిరిలో ఉద్యోగాలు ఉన్నాయి . ఉచిత భోజనంతోపాటు ఈఎస్ఐ,పిఎఫ్ లు కల్పిస్తూ 18 వేల నుండి 20వేల వరకు జీతం అందిస్తూ ఉద్యోగం కల్పిస్తున్నారు. ఐదవ తరగతి నుండి ఆపై చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు మరిన్ని వివరాలకు 83176 84073, 9908347613 ఫోన్ నంబర్ కు పూర్తి వివరాలతో సంప్రదించవచ్చని తెలిపారు.

# మే 1న నరసప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన





**ఆస్పరి ఏప్రిల్ 29 :** ఆస్పరి మండల పరిధిలోని తంగరడోన గ్రామం లో మే 1న నరసప్ప స్వామి విగ్రహ ప్రతిష్టన కార్యక్రమశీ నిర్వహించారు. బుధ వారం పురోహితుడు గరుడాద్రి రామ సుబ్బయ్య శాస్త్రి వారి శిష్య బృందంచే 29 వ తేదీ బుధవారం 8 గంటలకు గణపతి పూజ, కంకణ ధారనము, బుత్కకి వర్ణము, కలశ స్థాపనము, అగ్ని ప్రతిష్ట గణపతి హోమము, దేవుడికి అభిషేకము, మరియు ఆరు గంటల దేవుడి విగ్రహమునకు గ్రామే ఉత్సయము తీర్థప్రసాదము 30 వ తేదీన ఉదయం 8 గంటలకు మహా సవన్నము అభిషేకం జగము హోమము 12 గంటలకు తీర్థ ప్రసాదము సాయంత్రం ద్యనాది హోమమం తీర్థ ప్రసాదము అందజేశారు.మే 1న శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 8:30 వరకు మంత్రస్థాపన, నవరత్న పంచలోహ స్థానము విగ్రహ ప్రతిష్ట కలనాసము, ప్రాణ ప్రతిష్ట, బలి పూజ హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదము జరుగును. ఈ కార్యక్రమంలో భక్త బృందం బెల్లం పెద్ద రంగన్న, దుమ్మన్న దస్తగిరి కురువ ఉమాపతి, గురుసిద్ధప్ప, ఈరన్న, కోతిరెళ్ల నాగరాజు, మిషన్ పెద్ద రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భారతం - సుసంపన్న భారతం

## (30 ఏప్రిల్ "ఆయుష్మాన్ భారత్ దివస్" సందర్భంగా)

"ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం"లో భాగంగా కేంద్ర ప్రభుత్వం "ఆయుష్మాన్ భారత్ పథకం" ప్రవేశపెట్టడంతో పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సకాలంలో వైద్య ఆరోగ్య పరిరక్షణ చర్యలకు నడుం బిగించినట్లు అయ్యింది. ఏప్రిల్ 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం నేడు లక్షల భారతీయ అట్టడుగు వర్గాలకు ఆరోగ్యాన్ని అందుబాటు ఖర్చుతో అందించే వరంగా మారింది. ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భారత్ తీసుకున్న ఏ చక్కని పేదల పక్షపాత పథకంగా గత ఏడు ఏళ్లుగా కొనసాగుతున్నది. కేంద్ర రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా "సమ్మిళిత వైద్య ఆరోగ్య సంరక్షణ" ధ్యేయంగా కొనసాగుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం అన్ని రాష్ట్రాలకు విస్తరించవలసిన అవసరం ఉందని తెలుసుకోవాలి.

ఆయుష్మాన్ భారత్ పథక పక్షోత్సవాలు/దినోత్సవం:

"అందరికీ అందుబాటులో వైద్య ఆరోగ్యం" అనే నినాదంతో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ పథకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, అట్టడుగు వర్గాలకు ఈ పథకం ఆరోగ్య గొడుగు పట్టడం, ఆయుష్మాన్ కార్డులను కుటుంబాలకు అందజేయడం లాంటి లక్ష్యాలను అమలు చేయడానికి ప్రతి ఏట 30 ఏప్రిల్ రోజున "ఆయుష్మాన్ భారత్ దివస్/దినోత్సవం" పాటించడంతో పాటు రెండు వారాల పాటు "ఆయుష్మాన్ భారత్ పక్షోత్సవాలు/పక్వాడా" జరుపుకోవడం 2019 నుంచి ఆనవాయితీగా మారింది. 2026 ఆయుష్మాన్ భారత్ దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ ప్రాథమిక ఆరోగ్య సురక్ష" అనే అంశాన్ని తీసుకుని ముందుకు సాగుతున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి అందరినీ చేర్చడానికి విస్తృతమైన ప్రయత్నాలు లేదా ప్రచారాలు నిర్వహించడం జరుగుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అభాగ్యులను ఈ ఫథకంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రజలకు పథకానికి మధ్య దూరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

పేదల పాలిట పెన్నిధి – ఆయుష్మాన్ భారత్ పథకం:


ఆరోగ్యం ఓ కనీస మానవ హక్కు అని, అది విలాసం (లగ్జరీ) కాదని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించడం, పేద కుటుంబాలకు ఆయుష్మాన్ కార్డులు జారీ చేయడం, వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం, గ్రామీణ వైద్య సిబ్బందిని ప్రోత్సహించడం, పేదల నమ్మకాన్ని గెలుచుకోవడం, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించడం కొనసాగడం సంతోషదాయకం. భారత అట్టడుగు వర్గాల్లో 55 కోట్ల లబ్ధిదారులను ఈ పథకం కిందకు తీసుకొచ్చి వారి వైద్య ఖర్చులను భారీగా తగ్గించడం జరుగుతోంది. దేశవ్యాప్తంగా 5 లక్షల కుటుంబాలు, 40 కోట్ల ఆయుష్మాన్ కార్డులు అందజేసి 31,846 ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కీళ్ల మార్పిడి, బైపాస్ సర్జరీ లాంటి వైద్య చికిత్సలు కూడా ఈ పథకం కిందకు చేర్చబడ్డాయి.

ఆయుష్మాన్ భారత్ దివస్‌లో భాగంగా గ్రామీణ స్థాయి వరకు వైద్య శిబిరాలు, ఆరోగ్య విద్య సెమినార్లు, పౌర సమాజానికి చేరువలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆరోగ్య భారతమే సంపన్న భారతం అనే నినాదాన్ని నిజం చేయడానికి దేహదపడుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య ఆసరా కావాలని కోరుకుందాం, రేపటి వైద్య ఆరోగ్య సంరక్షణకు నేడే ఆయుష్మాన్ కార్డులు తీసుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# గార్లదిన్నె మండలంలో బెల్ట్ షాపుల బీభత్సం -- ప్రజల్లో ఆందోళన

**గార్లదిన్నె :**గార్లదిన్నె మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. అధికారిక వైన్ షాపుల కంటే ఎక్కువగా ఈ అక్రమ మద్యం దుకాణాలు పనిచేస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల మధ్య, కాలనీలలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే కనబడుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బెల్ట్ షాపుల ప్రభావంతో యువత దారితప్పుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. రోజంతా ఈ షాపుల వద్దే గుమికూడి మద్యం సేవిస్తూ గొడవలకు దిగుతున్న పరిస్థితి నెలకొంది. చిన్నచిన్న విషయాలకే గొడవలు, కొట్లాటలు జరుగుతుండటంతో గ్రామాల్లో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయి. మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ బయటకు రావడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని, మద్యం వ్యసనం వల్ల అనేక ఇళ్లు నాశనం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే, ఈ అక్రమ బెల్ట్ షాపుల గురించి సంబంధిత అధికారులకు తెలిసినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు ముడుపుల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటూ, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపి అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు పునరుద్ధరించాలని, యువత భవిష్యత్తును కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖలు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటాయా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.




# నారా లోకేష్ ఆధ్వర్యంలో సరికొత్త శకం ప్రారంభమైంది ఇక తెలుగుదేశం పార్టీ మరింత ఉత్సాహంగా పని చేస్తుంది

## నూతన జాతీయ, రాష్ట్ర కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి







**అనంతపురం ప్రతినిధి 29**విజయవాడలో ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన దగ్గుపాటి ప్రసాద్ టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారి రాజేష్ కు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నూతన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో కొత్త శకం ప్రారంభమైందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణలో సాగింది. ప్రమాణస్వీకారోత్సవం అనంతరం టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ని, జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారి రాజేష్ ని, 2వసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పల్లా శ్రీనివాసరావు ని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చాలు అందజేసి, శాలువతో సన్మానం చేశారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజవర్గానికి చెందిన పలువురు నేతల రాష్ట్ర కమిటీలో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో వారికి కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 252 మందితో పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు కావడంతో ఒక ఉత్సాహం కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లలో ఎంతో మంది నాయకులు అనేక పోరాటాలు చేసి.. వైసీపీకి ఎదురు నిలబడ్డారన్నారు. ఇందులో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలన్నారు. యువగళం అంటూ ఆయన వేసిన అడుగులు వైసీపీ పతనానికి, టీడీపీ విజయానికి నాంది పలికాయన్నారు. ఆయన నడిచే మార్గమంతా యువతకు నమ్మకం, ప్రజలకు భరోసా కల్పిస్తూ సాగిందన్నారు. కూటమి విజయంలో నారా లోకేష్ పాత్ర చాలా ఉందన్నారు. అధినేతపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన సమయంలో నారా లోకేష్ చూపిన సంయనం, ధైర్యం ఆయన పరిణితికి నిదర్శనమన్నారు. ఆ రోజు ఆయన అంత ధైర్యంగా నిలబడ్డారు కాబట్టే.. పార్టీ మరింత బలంగా మారిందన్నారు. ఇటు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు మంత్రిగా రాష్ట్రానికి విశేషమైన సేవలు అందిస్తూ.పార్టీని బలోపేతం చేస్తున్నారన్నారు. కార్యకర్తలకు ఒక రాజకీయ పార్టీ ఎలా అండగా ఉండాలో చూపించిన నాయకుడు నారా లోకేష్ అన్నారు. కేవలం వంద రూపాయల సభ్యత్వంతో 5లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వడం అన్నది కార్యకర్తల కుటుంబాలకు ఒక భరోసా కల్పించిందన్నారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో ఇక నుంచి పార్టీ మరింత బలంగా పని చేస్తుందని.దేశంలోనే టీడీపీ ఒక శక్తిగా మారుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని చింతలపూడి ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్ స్పష్టం చేశారు








**ఏలూరు ప్రతినిధి 29:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ పథం" కార్యక్రమాన్ని చింతలపూడి మండలం ఫాతిమాపురం గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి-పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని అన్నారు.స్వచ్ఛంద్ర కార్పొరేషన్ వారి స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు,మండలంలోని క్లాప్ మిత్రాలను ఒకచోట సమీకరించి, ప్రతి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం వంటి అంశాలను కూడా ఈ కార్యక్రమంలో భాగంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# మండలంలో మెరిసిన సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హై స్కూల్



**ఎల్కతుర్తి, :** పదో తరగతి ఫలితాల్లో సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో మంచి ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని ఎన్. కృష్ణవేణి 546 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం దక్కించుకోవడం విశేషం. ఈ విజయంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తిక రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వం విద్యార్థులను విజయ మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, లావణ్య, సురేష్, ఆశా బేగం, రమేష్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన జైపూర్ విద్యార్థినులు ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహానికి 100 శాతం ఫలితాలు

**జైపూర్, ఏప్రిల్ 29 :** ఇటీవల విడుదలైన పదవ తరగతి (రూజ) ఫలితాల్లో జైపూర్ మండలంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహ విద్యార్థినులు అద్భుత విజయాలను సాధించారు. ఈ వసతి గృహం నుండి పరీక్షలకు హాజరైన 15 మంది విద్యార్థినులు అందరూ ఉత్తీర్ణత సాధించి, 100% ఫలితాలను నమోదు చేయడం విశేషం. ఈ ఫలితాల్లో పలువురు విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించి వసతి గృహానికి పేరు తీసుకువచ్చారు. గద్దల అశ్విత 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి వసతి గృహ స్థాయిలో మొదటి టపర్ గా నిలిచింది. గద్దల జాశ్విత 538 మార్కులు సాధించి రెండవ టోపర్ గా నిలిచింది. అంతేకాకుండా, మొత్తం 15 మందిలో 6 గురు విద్యార్థినులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించడం వారి ప్రతిభకు నిదర్శనం. వీరు కేవలం వసతి గృహ స్థాయిలోనే కాకుండా, స్థానిక జెడ్పిహెచ్ఎస్ జైపూర్ పాఠశాల స్థాయిలో కూడా మొదటి మరియు రెండవ టాపర్ గా నిలవడం గమనార్హం. విద్యార్థినుల ఈ ఘనవిజయంపై వసతి గృహ సంక్షేమ అధికారిణి ఇషా లక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయులకు, ట్యూటర్లకు, మరియు తోడ్పాటు అందించిన తల్లిదండ్రులకు, వసతి గృహ సిబ్బందికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ విద్యార్థినులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.

## సాగంటి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మే 1 నుండి సమ్మర్ డ్రాయింగ్ క్లాసులు,ఆర్ట్ ఛాలెంజ్ సీజన్ -2



**హన్మకొండ :** సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతి సంవత్సరం లాగే ఈసారి వేసవి సెలవులను చిన్నారులు సద్వినియోగం చేసుకునేలా సమ్మర్ డ్రాయింగ్,హ్యాండ్ రైటింగ్ క్లాసులు నిర్వహిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు.మే ఒకటి నుండి 21 రోజుల పాటు ఆన్లైన్,ఆఫ్ లైన్ లలో డ్రాయింగ్, పెయింటింగ్,క్రాఫ్ట్ మేకింగ్ పాట్ పెయింటింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నామని,శిక్షణ అనంతరం అందరికి సర్టిఫికెట్, మెడల్ అందించబడతాయని, డ్రాయింగ్ కిట్ కూడా ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు.అలాగే మే 1 నుండి 10 వ తారీఖు వరకు సాగంటీస్ ఆర్ట్ ఛాలెంజ్ సీజన్ -2 నిర్వహిస్తున్నామని ఇందులో పది రోజుల పాటు పది అంశాల్లో ఆర్ట్,క్రాఫ్ట్ వర్క్ లు ఇంటి వద్దే ఉండి చేయవలసి ఉంటుందని,ఎక్కడి నుండి ఐన పాల్గొనవచ్చని, వారు చేసిన వర్కులు అన్ని అకాడమీ నాలుగవ వార్షికోత్సవం, సంబరాల్లో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమం చిన్నారుల చిత్ర కళా సంత-2 లో ప్రదర్శించ బడతాయని,మూడు విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ ఛాలెంజ్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి,ప్రముఖ ఆర్టిస్టుల చేతుల మీదుగా కండువా,ట్రోఫీ,సర్టిఫికెట్,మెడల్, స్పెషల్ గిఫ్ట్ అలాగే ప్రధమ ద్వితీయ,తృతీయ, బహుమతలు ప్రతి విభాగం లో అందించబడతాయని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 8143643337 ఫోన్ ద్వారా, సంప్రదించగలరు అని,సాగంటి మంజుల పేర్కొన్నారు.

# పరామర్శ





క్యాతనపల్లి : ఒకటో వార్డ్ కౌన్సిలర్ కౌడగొని సాంబయ్య అస్వస్థతకు గురై సింగరేణి ఏరియా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా విషయం తెలుసుకొని, పరామర్శించిన క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ లిగోడిసెల సంధ్యా రాణి- రాజా రమేష్ కౌన్సిలర్లు

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలకై అభ్యర్థుల ఎంపిక

### జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



**జైపూర్, ఏప్రిల్ 29 :** జైపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిక ప్రక్రియను అధికారులు మరియు బ్యాంక్ మేనేజర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. సత్యనారాయణ మాట్లాడుతూ, మండల పరిధిలోని నాలుగు బ్యాంకుల ద్వారా మొత్తం 24 యూనిట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ రుణాల కోసం మొత్తం 137 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియలో ఎంపీడీవోతో పాటు ఎంపీఓ శ్రీపతి బాపురావు , కార్యాలయ సూపరింటెండెంట్ జి. భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. అలాగే వివిధ బ్యాంకుల మేనేజర్లు :సుధీర్ కుమార్ టీజీబీ జైపూర్,అనీష్,టీజీబీ ఇందారం,రాకేష్ టీజీబీ కుందారం,అమిత్ కుమార్ ఎస్‌బీఐ జైపూర్' తదితరులు పాల్గొని అభ్యర్థుల అర్హతలను పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల నుంచి భారీ సంఖ్యలో దరఖాస్తుదారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీజిల్ కొరతతో వ్యవసాయం కుదేలు -- సరఫరా పెంచాలి

### రైతు రక్షణ సమితి డిమాండ్
### రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి** హనుమకొండ జిల్లా లో తీవ్రంగా నెలకొన్న డీజిల్ కొరత కారణంగా వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటోంది. సాగు కాలంలో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాలకు అవసరమైన డీజిల్ అందుబాటులో లేక రైతులు పనులు నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతుల్లో ఆందోళన రోజురోజుకు పెరుగుతోంది. ఈ పరిస్థితిపై తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తీవ్రంగా స్పందిస్తూ, "డీజిల్ లేకపోతే వ్యవసాయం ఎలా సాగుతుంది? రైతు ఎలా బతుకుతాడు?" అని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ తగినంత డీజిల్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులకు డీజిల్ కొరత మరొక పెద్ద దెబ్బగా మారిందని, ఈ పరిస్థితి కొనసాగితే పంటలే కాదు రైతుల భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రతి మండలంలో డీజిల్ సరఫరాను పెంచి, రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా వ్యవసాయ పనులు కొనసాగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పౌర సరఫరా శాఖ అధికారులను కోరారు. రైతు సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి వెంటనే పరిష్కారం చూపాలని తెలంగాణ రైతు రక్షణ సమితి తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుకిని సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్, మాధవరావు, రవి కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మెరుగైన ఫలితాలు

### దగ్గు కావ్యశ్రీ (521) మండల ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానం






**ఎల్కతుర్తి :** 2025-26 విద్యాసంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వల్లభాపూర్‌కు చెందిన విద్యార్థిని కుమారి దగ్గు కావ్యశ్రీ 521 మార్కులు సాధించి ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఆళ్ళ వైష్ణవి 518 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలలో ద్వితీయ స్థానం పొందింది. ఈ సందర్భంగా కావ్యశ్రీను గ్రామ సర్పంచ్ శ్రీమతి పొనగంటి శ్వేత, ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్, పాఠశాల చైర్మన్ నీరజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, పద్మలత, రమాదేవి, కల్యాణి, వెంకట సుహాసిని, శోభారాణి, ప్రేమ్ ప్రసాద్ రావు అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు తెలిపారు.


# వేసవిలో ఏసీలో ఎక్కువ సేపు ఉంటున్నారా.. అక్కడే అసలు ప్రమాదం..!!

వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఏసీ వినియోగం వేగంగా పెరుగుతోంది. అయితే రోజంతా లేదా ఎక్కువసేపు ఏసీ గదుల్లోనే ఉండటం ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ పొడి బారడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గదులు సరైన విధంగా శుభ్రం చేయకపోతే బ్యాక్టీరియా, ఫంగస్ పెరిగి అలర్జీలు, సైనస్ సమస్యలు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఏసీ గదుల్లో గాలి పొడిగా ఉండటం వల్ల దుమ్ము, బ్యాక్టీరియా, వైరస్ కణాలు గాలిలో ఎక్కువసేపు తేలియాడే అవకాశం ఉంది. ఇవి శ్వాస ద్వారా శరీరంలోకి చేరి అలర్జీలు, సైనస్, ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఏసీ గదుల్లో తేమ శాతం తగ్గిపోవడంతో చర్మంలోని సహజ తేమ క్రమంగా తగ్గుతుంది. దీంతో చర్మం పొడిబారడం, చెమట తగ్గడం, చర్మం పెళుసుగా మారడం, అలర్జీలు రావడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. నిపుణుల సూచనలు ఎక్కువసేపు చల్లని వాతావరణంలో ఉండటం వల్ల శరీరం ఆ ఉష్ణోగ్రత కు అలవాటు బయట వేడి వాతావరణంలోకి వెళ్లినప్పుడు జలుబు, జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు కలగవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అదే విధంగా ఏసీలో చెమట పట్టకపోవడం వల్ల దాహం తక్కువగా అనిపిస్తుంది. దీనివల్ల నీరసం, అలసట, డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

దీర్ఘకాలం ఏసీ గదిలో కూర్చోవడం వల్ల రక్తప్రసరణ మందగించి కండరాలు, కీళ్ల నొప్పులు రావచ్చని వైద్యులు చెబుతున్నారు. గదిలో సహజ గాలి ప్రవేశించేలా చూడాలి. ఏసీ ఉష్ణోగ్రతను 24-26 డిగ్రీల మధ్య ఉంచాలి. తరచూ బయటకు వెళ్లి స్వచ్ఛమైన గాలి పీల్చాలి. చర్మం కోసం మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. సమయానికి తగినంత నీరు తాగాలి. తాత్కాలికంగా చల్లదనాన్ని అందించే ఏసీపై పూర్తిగా ఆధారపడకుండా, మితంగా వినియోగిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. చల్లదనం కోరుకోవటం సహజం. పెరుగుతున్న ఎండలతో ఏసీ లకు డిమాండ్ పెరిగింది. వేసవి వేడిని తట్టుకునేందుకు ఇళ్లలో, కార్యాలయాల్లో, వాహనాల్లో ఎక్కువసేపు ఏసీ వినియోగిస్తున్నారు. ఏసీ లో ఎక్కువ సేపు ఉండటం తో అనేక సమస్యలు పొంచి ఉన్నాయి. చల్లదనం కోసం ఏసీని ఎక్కువ గా వినియోగిస్తే దీర్ఘకాలిక సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో.. ఎక్కువగా ఏసీకి అలవాటు పడకుండా.. జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వినియోగం విషయంలోనూ కీలక సూచనలు అందిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 30** పరిగి డివిజన్ పూడూరు మండలం మన్నెగూడలోని జీకే గార్డెన్ లో జరిగిన చనుగోముల్ గ్రామ వాస్తవ్యులు సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారుద

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి









**పరిగి :** పట్టణంలోని శారద గార్డెన్ లో మరియు లాల్ పహాడ్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో స్థానిక నాయకులు,ప్రజాప్రతి నిధులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పరిగి ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శులు రఘునాథరెడ్డి శ్రీనివాస్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకుడు పాల్గొన్నారు


## పల్లె పల్లెకు బీసీ వాదం.. బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం.. బేరి రామచంద్ర యాదవ్‌లి



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 30 పరిగి డివిజన్ :**పల్లె పల్లెకు బీసీ వాదం.. బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం అనే నినాదంతో పోరాటం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. పార్లమెంట్లో ఓబీసీ బిల్లు ప్రవేశపెట్టాలి రెండు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగ సవరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీ సామాజిక చట్టం ను వెంటనే అమలు చేయాలి కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీల రాజ్యాంగ బద్ధమైన హక్కులను సాధించుకునేందుకు ప్రతి గ్రామంలో బీసీలు సంఘటితం అవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక సంఘాల అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.

## పదో తరగతి ఫలితాలలో కనేకల్ పాఠశాల విద్యార్థుల హవా

**మాడుగుల పల్లి మండలం** కనేకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ కనేకల్ గ్రామానికి చెందిన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు V అంజలి525 కాటేపల్లి రేణు523 మార్కులూా. ఆది శివకేశవ522 S నందిని518 V. కావ్య 515 E మోక్షిత్ 500 మార్కులు సాధించి సత్తా చాటారు కనేకల్ పాఠశాలలో పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల కార్లో సార్ మా విద్యార్థులు మార్కులు సాధించారు గత 20 సంవత్సరాలుగా విద్యాసంస్థలు మెరుగైన విద్యను అందిస్తూ విద్యార్థుల యొక్క ప్రతిభను ఎల్లప్పుడూ చాటుతూ వారికి చక్కని విద్యతో పాటు భవిష్యత్తు కూడా ప్రయోజనకరంగా ఉండే నాణ్యమైన విలువలతో కూడిన సంస్కారాన్ని నేర్పుతూ అంకితభావంతో చదువును అభ్యసించిన మంచి మార్కులు సాధించిన మా విద్యార్థులకు తగిన పారిషత్వంతో వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## రాష్ట్రంలో ఉన్న బాల భవన్ లకు అధిక బడ్జెట్ కేటాయించాలి

**-బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్.**

**కోహెడ(సిద్దిపేట జిల్లా)ఏప్రిల్ 29:**సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర గవర్నర్ చే తెలంగాణ రాష్ట్రస్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్ర బోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేస్తూ ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ..అంతర్జాతీయ నృత్య దినోత్సవ సందర్భంగా నృత్య కళాకారులకు శుభాకాంక్షలు తెలిపారు మానసిక ఉల్లాసాన్ని కలిగించే అద్భుతమైన కళ నృత్యమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాచీన కలలు సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థి దశనుండే విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణలో బోధన ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఉన్న బాల భవన్ లకు అధిక బడ్జెట్ కేటాయించి విద్యార్థుల కోసం వేసవి శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులు కళా నైపుణ్యం సృజాత్మకత వెలికి తీసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు సమాజంలో



క్రమశిక్షణ వ్యక్తులుగా తయారు కావాలని ఆయన అన్నారు.తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.చదువుతోపాటు కలల పట్ల విద్యార్థులు ముగ్గ చూపాలని ఆయన అన్నారు నిద్రపోతున్న సమాజాన్ని మేలు కుల్పేదే కళ అని ఆయన అన్నారు.కలలో రాణిస్తే అద్భుతాలు సృష్టించేది కళాకారులని ఆయన పేర్కొన్నారు.జీవన నైపుణంలో కళా అనేది ఒక భాగమని అది గుర్తింపుకు చాలా గొప్పదని ఆయన అభివందించారు.కలల పట్ల సాంస్కృతి పట్ల చిన్నప్పుడు నుండే విద్యార్థులకు మన భారత నాగరికతను విద్యార్థులు పునికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.వేసవికాలంలో ఇంటి వద్ద ఉంటున్న విద్యార్థులు ఈతకు వెళ్ళవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు నిత్య కళాకారులకు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.పదవ తరగతిలో పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఏమి భయపడవద్దని మళ్లీ పరీక్షలు రాయవచ్చని తల్లిదండ్రులు విద్యార్థుల్లో పట్ల జాగ్రత్త వహించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు.విద్యార్థులారా భయం వీడితే జయం మీదే అనే నినాదంతో మళ్లీ పరీక్షలు రాయవచ్చని ఆయన కోరారు.

## సత్యం ఇంటర్నేషనల్ స్కూల్స్ 10వ తరగతి విద్యార్థుల ప్రభంజనం

**మీర్ పేట్ :** ప్రాంతంలో అత్యధిక మార్కులు సాధించిన ఏకైక స్కూల్ సత్యం ఇంటర్నేషనల్. మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ లో సత్యం ఇంటర్నేషనల్ స్కూల్స్ 10వ తరగతి విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు మీర్ పేట్ ప్రాంతంలో అత్యధిక మార్కులు సాధించిన ఏకైక స్కూల్ సత్యం ఇంటర్నేషనల్ యాజమాన్యం చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతు పదవి తరగతి లో మొత్తం 71 మంది విద్యార్థుల ఉతిర్ణలు కాగా 36 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారు.గత 20 సంవత్సరాలుగా మా విద్యాసమస్థ మెరుగైన విద్యని అందిస్తూ, విద్యార్థుల యొక్క ప్రతిభను ఎల్లప్పుడూ చాటుతూ వారికి చక్కని విద్య తొ పాటు భవిష్యతూ కూ ప్రయోజన కరంగా ఉండే నాణ్యమైన విలువలతొ కూడిన సంస్కారాని నేర్పుతు అంకిత భావంతొ చదువును అభ్యసించిన మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థులను సన్మానించిన తగిన పరితోషకంతొ వారి తల్లీ తండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ






కార్యక్రమం లో సత్యం ఇంటర్నేషనల్ స్కూల్ కరెస్పాండంట్ రవి దేవి, అకాడమిక్ డైరెక్టర్ తేజశ్రీ, మరియు ఉపాధ్యాయులు పెద్దఎత్తున విద్యార్థులు తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి

**ఆసిఫాబాద్ :** కేరమేరి మండలం, గోయాగం గ్రామంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి మొదటగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, అనంతరం విగ్రహాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ గారు చూపిన సమానత్వం, అక్షర జ్ఞానం అనే బాటలో మనమందరం పయనించాలి. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, కుల, మతాలకు అతీతంగా సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి.

ఈ కార్యక్రమంలో పలు మండలాల ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## భోజనం చేశాక వేసే యోగాసనం ఇది.. 5 నిమిషాలు చేస్తే జీర్ణ సమస్యలు ఉండవు..

భోజనం ముగిసిన కొద్దిసేపటికే పొట్ట బరువుగా అనిపించడం, ఉబ్బరం, అలసట వంటి సమస్యలు చాలామందిని వేధిస్తాయి. ముఖ్యంగా రాత్రి భోజనం తర్వాత ఈ అసౌకర్యం నిద్రపైనా ప్రభావం చూపుతుంది. అలాంటి సమయంలో వెంటనే మందులు తీసుకోవడం లేదా పడుకోవడం కంటే ఒక సులభమైన సహజ మార్గం ఉంది. అదే వజ్రాసనం లేదా థండర్‌బోల్ట్ పోజ్. వజ్రాసనం భోజనం తర్వాత జీర్ణక్రియకు సహాయపడే సులభ యోగా ఆసనమని యోగా నిపుణులు చెబుతున్నారు. వజ్రాసనం ప్రత్యేకత ఏమిటంటే, ఇది భోజనం చేసిన వెంటనే చేయగలిగే అరుదైన యోగా ఆసనాలలో ఒకటి. భారతీయ సంప్రదాయంలో శతాబ్దాలుగా దీన్ని జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉపయోగిస్తున్నారు. పరిశోధనల ప్రకారం యోగా అభ్యాసం చేసే వ్యక్తులు ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక చలనం, జీవనశైలి అలవాట్లను అనుసరిస్తారు.రక్త ప్రసరణ మెరుగ్గా..ఈ ఆసనం చేయడం వల్ల శరీరంలో జీర్ణక్రియ అవయవాలకు రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీని వలన ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అలాగే ఉబ్బరం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాకుండా వెన్ను కండరాలు బలపడటానికి ఇది సహాయపడుతుంది. కొంతవరకు సయాటికా నొప్పి తగ్గించడంలో కూడా ఉపశమనం ఇస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. టైప్-2 డయాబెటిస్ లక్షణాల నియంత్రణలో కూడా ఇది కొంత ఉపయోగకరమని పరిశోధనలు చెబుతున్నాయి. వజ్రాసనం చేయడం చాలా సులభం. ముందుగా నేలపై మోకాళ్లపై కూర్చోవాలి. మోకాళ్లు కలిపి ఉంచి, పాదాలపై పిరుదులను వుంచాలి. వెన్నుని నిటారు గా ఉంచి, భుజాలను రిలాక్స్ చేయాలి. చేతులను తొడలపై ఉంచి, కళ్లను మూసుకుని నెమ్మదిగా శ్వాస తీసుకోవాలి.



భోజనం తర్వాత 5 నుంచి 10 నిమిషాల పాటు ఈ ఆసనంలో ఉండటం మంచిది. కొత్తవారు మొదట 2-3 నిమిషాల నుంచి ప్రారంభించి, క్రమంగా సమయాన్ని పెంచుకోవచ్చు.వీరు వేయకూడదు..ఈ ఆసనం చేసిన కొద్దిసేపటికే పొట్ట తేలికగా అనిపించడం మొదలవుతుంది. దీన్ని రోజువారీ అలవాటుగా మార్చుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, ఆమ్లత్వం, అజీర్ణ సమస్యలు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఇది మనసుకు ప్రశాంతతను కూడా ఇస్తుంది. అయితే తీవ్రమైన మోకాళ్ల నొప్పి, కాళ్ల గాయాలు లేదా కీళ్ల సమస్యలు ఉన్నవారు ఈ ఆసనం వేయకూడదు. అవసరమైతే కాళ్ల మధ్య కుషన్ ఉపయోగించడం ద్వారా సౌకర్యంగా చేసుకోవచ్చు. దీన్ని దీర్ఘకాలిక జీర్ణ సమస్యలకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు. తరచూ ఇబ్బందులు ఎదురైతే వైద్యులను సంప్రదించడం అవసరం. ఇక వజ్రాసనం అసలు ప్రయోజనం దీన్ని క్రమం తప్పకుండా వేయడంలోనే ఉంది. భోజనం తర్వాత వెంటనే పడుకోవడం లేదా మొబైల్ వాడటం కంటే, కొన్ని నిమిషాలు వజ్రాసనంలో కూర్చోవడం ద్వారా ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. చిన్న అలవాటు అయినా, పెద్ద మార్పును తీసుకువస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# జైస్వాల్ జోరు.. రికార్డుల హోరు.. 20వ సారి 50 స్కోరుతో దిగ్గజాల సరసన స్థానం

: రాజస్థాన్ రాయల్స్ యంగ్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ మరోసారి బ్యాట్‌తో తన సత్తా ఏంటో చూపించాడు. ఐపీఎల్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 51 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ ఆడిన జైస్వాల్, రాజస్థాన్ రాయల్స్ చరిత్రలోనే అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్‌లో యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై అందరి దృష్టి ఉన్నప్పటికీ, జైస్వాల్ మాత్రం తనదైన శైలిలో సైలెంట్ హీరోలా చెలరేగిపోతున్నాడు. తాజాగా సాధించిన ఈ ఫిఫ్టీతో రాజస్థాన్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన దిగ్గజాల జాబితాలో జైస్వాల్ చేరిపోయాడు.రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు (50ం ఎఫ్లకీవం) చేసిన ఆటగాళ్ల జాబితాలో యశస్వి జైస్వాల్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 19 సార్లు ఈ ఘనత సాధించిన సీనియర్ ప్లేయర్ అజింక్యా రహానేను జైస్వాల్ అధిగమించాడు. కేవలం 75 ఇన్నింగ్స్‌లలోనే జైస్వాల్ 20వ సారి 50ం మార్కును దాటడం విశేషం. ప్రస్తుతం ఇతని కంటే ముందు జోస్ బట్లర్ (25 సార్లు), సంజు శాంసన్ (25 సార్లు) మాత్రమే ఉన్నారు. జైస్వాల్ ఉన్న ఫామ్‌ను చూస్తుంటే త్వరలోనే వీరిద్దరి రికార్డులను కూడా తుడిచిపెట్టేలా కనిపిస్తున్నాడు.రాజస్థాన్ రాయల్స్ తరపున అత్యధిక 50ం స్కోర్లు:

25 సార్లు -- జోస్ బట్లర్ (82 ఇన్నింగ్స్‌లు)
25 సార్లు -- సంజు శాంసన్ (144 ఇన్నింగ్స్‌లు)
20 సార్లు -- యశస్వి జైస్వాల్ (75 ఇన్నింగ్స్‌లు)
19 సార్లు -- అజింక్య రహానే (93 ఇన్నింగ్స్‌లు)
16 సార్లు --షేన్ వాట్సన్ (76 ఇన్నింగ్స్‌లు)



2500 పరుగుల మైలురాయికి చేరువలో యశస్వి జైస్వాల్ ఐపీఎల్ కెరీర్ ఇప్పుడు సరికొత్త శిఖరాలను తాకుతోంది. ఇప్పటివరకు ఆడిన 76 మ్యాచుల్లో జైస్వాల్ 2,472 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరో 28 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 2500 పరుగుల క్లబ్‌లో చేరిపోతాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ఆటగాళ్లలో ఒకడిగా నిలుస్తాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 ఇన్నింగ్స్‌లలో 306 పరుగులు చేసిన జైస్వాల్, ఆ జట్టు తరపున రెండో అత్యధిక స్కోరర్‌గా కొనసాగుతున్నాడు.జైస్వాల్ -- రాజస్థాన్ సైలెంట్ హీర ప్రస్తుతం అందరి దృష్టి 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. కానీ మైదానంలో నిలకడగా రాణిస్తూ జట్టుకు విజయాలను అందిస్తున్నది మాత్రం జైస్వాల్. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా పవర్‌ప్లేలో జైస్వాల్ ఇచ్చిన ఆరంభం రాజస్థాన్ విజయానికి బాటలు వేసింది. వైభవ్ సూర్యవంశీ ఆకర్షణలో జైస్వాల్ ప్రతిభ మరుగున పడిపోతోందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కానీ జైస్వాల్ మాత్రం తన పని తాను చేసుకుంటూ రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తున్నాడు.


# ప్లేఆఫ్స్ రేసు నుంచి ఆ 5 జట్లు అవుట్.





ప్రస్తుత సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ఏమాత్రం కలిసి రావడం లేదు. కోల్‌కతా ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో వెనుకబడింది. మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే ఆ జట్టుకు అవకాశాలు ఉంటాయి. అయితే, ఫామ్‌లో ఉన్న హైదరాబాద్, బెంగళూరు జట్లతో తదుపరి మ్యాచ్‌లు ఉండటం కోల్‌కతాకు పెద్ద సవాల్‌గా మారింది. లక్నో పరిస్థితి కూడా భిన్నంగా ఏమీ లేదు. రిషబ్ పంత్ నాయకత్వంలోని ఈ జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. ఒక్క ఓటమి ఎదురైనా లక్నో టోర్నీ నుంచి అధికారికంగా తప్పుకోవాల్సి ఉంటుంది.సంక్షోభంలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్..ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో ఉన్న ముంబై, ప్లేఆఫ్స్ చేరాలంటే మిగిలిన ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింటిలో గెలవాలి.కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 103 పరుగుల తేడాతో ఓటమి చెందడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అత్యంత విచిత్రంగా ఉంది. ఒక మ్యాచ్‌లో 264 పరుగులు చేసిన అదే జట్టు, తర్వాతి మ్యాచ్‌లో 75 పరుగులకే కుప్పకూలడం ఆశ్చర్యకరం. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఉన్న ఢిల్లీ, ఇకపై ప్రతి మ్యాచ్‌ను నాకౌట్‌లా భావించాల్సి ఉంటుంది.
ఆయుష్ లేని లోటుతో చెన్నై సూపర్ కింగ్స్..
చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఈ సీజన్ అగ్నిపరీక్షగా మారింది. యువ ఆటగాడు ఆయుష్ మాత్రే అందుబాటులో లేకపోవడం జట్టు సమతుల్యతను దెబ్బతీసింది. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరో స్థానంలో ఉన్న చెన్నై, తదుపరి మ్యాచ్‌ల్లో ముంబై, హైదరాబాద్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాలి. సంజు శాంసన్ వ్యక్తిగత ప్రదర్శనపైనే జట్టు ఆధారపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. వరుస విజయాలు సాధించకుంటే ఛాంపియన్ జట్టు లీగ్ దశలోనే ఇంటికి వెళ్లక తప్పదు.ఐపీఎల్ 2026 రసవత్తరంగా సాగుతున్న తరుణంలో, దిగ్గజ జట్లు సైతం నిలకడ లేని ప్రదర్శనతో వెనుకబడుతున్నాయి. కేవలం అద్భుతాలు జరిగితే తప్ప ఈ ఐదు జట్లు ప్లేఆఫ్స్ చేరడం అసాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే మ్యాచ్‌లు ప్రతి జట్టు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి

# ఐపీఎల్ హిస్టరీలో తొలిసారి



ఐపీఎల్ చరిత్రలో ఎన్నో చిరస్మరణీయ ఘట్టాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కానీ, ఈ సీజన్‌లో జరగబోయే ఓ మాత్రం భారత టీ20 లీగ్ చరిత్రలో మునుపెన్నడూ చూడనిది. ఐపీఎల్‌లో తొలిసారిగా తండ్రీకొడుకుల జట్లు తలపడనున్నాయి. ఐపీఎల్ 2026 మార్చి 28న ప్రారంభం కానుంది. లీగ్ 19వ సీజన్‌లోని మొదటి భాగం ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ క్రమంలో అసలు తండ్రీకొడుకుల జట్లు ఎప్పుడు తలపడతాయి? ఐపీఎల్‌లో ఆ చారిత్రాత్మక మ్యాచ్‌ను మనం ఎప్పుడు చూడబోతున్నాం? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..ఐపీఎల్‌లో తొలిసారిగా సచిన్, అర్జున్ జట్ల మధ్య పోరు..ముందుగా, ఆ తండ్రీకొడుకులు ఎవరో తెలుసుకుందాం. మనం మాట్లాడుకుంటున్నది సచిన్ టెండూల్కర్, అతని కుమారుడు అర్జున్ టెండూల్కర్ గురించి. ఐపీఎల్ 2025 వరకు, వీరిద్దరూ ముంబై ఇండియన్స్ జట్టుతో అనుబంధం కలిగి ఉన్నారు. అయితే, ఐపీఎల్ 2026లో పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంది. ఈసారి, ఐపీఎల్ 2026 వేలంలో ఎల్ఎస్‌జీ (రూ+) టీం అర్జున్ టెండూల్కర్ ను దక్కించుకుంది. దీంతో ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో అర్జున్ భాగమయ్యాడు. మరోవైపు, సచిన్ టెండూల్కర్ మునుపటిలాగే ముంబై ఇండియన్స్‌తో అనుబంధం కొనసాగిస్తున్నాడు.తండ్రీకొడుకుల జట్టు ఏ రోజున పోటీపడుతుంది..?ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ బరిలోకి దిగగానే సచిన్, అర్జున్ ఒకరినొకరు ఢీ కొట్టనున్నారు. అయితే ఈ మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.. ఐపీఎల్ 2026లో మే 4వ తేదీన ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తొలిసారిగా తలపడనున్నాయి. అదే రోజు, ఐపీఎల్‌లో తండ్రీకొడుకులు కూడా తొలిసారిగా ఒకరినొకరు ఎదుర్కోనున్నారు. ఈ మ్యాచ్ వాంఖడే స్టేడియంలో జరగనుంది.

# మరోసారి పెరిగిన బంగారం ధరలు



బంగారం ధరలు రోజు రోజుకు మారుతున్నాయి. ఇప్పటికే దాదాపు లక్ష ఎనభై వేలకు ఎగబాకిన బంగారం ధరలు యుద్ధం నేపథ్యంలో దాదాపు 30 వేలకు పైగా దిగి వచ్చింది. దీంతో చాలా మంది బంగారం ధరలు లక్షకు చేరువ అవుతాయని అందరూ ఊహించారు. కానీ డాలర్ పుంజుకోవడంతో మళ్లీ గోల్డ్ రేట్స్ పెరగడం ప్రారంభమైంది. కాగా, ఏప్రిల్1,2026 బుధ వారం రోజున బంగారం ధరల స్వల్పంగా పెరిగింది.గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.


ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉంగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.అద విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.అదే విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.

# లోన్‌ను ముందుగానే క్లోజ్ చేస్తే సిబిల్ స్కోర్ దెబ్బతింటుందా?




అదనపు డబ్బు లభించినప్పుడు రుణాన్ని ముందుగానే పూర్తిగా చెల్లించి ముగించాలనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. జువీ×ల భారాన్ని తగ్గించుకోవడం, వడ్డీ చెల్లింపులను ఆదా చేయడం వంటి ప్రయోజనాల దృష్ట్యా ఇది మంచి నిర్ణయంగా భావిస్తారు. అయితే ఈ ప్రక్రియను ఫోర్స్‌క్లోజర్ అని పిలుస్తారు. ఇది క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందా అనే సందేహం తరచూ వినిపిస్తుంది. నిపుణుల ప్రకారం.. సాధారణంగా రుణాన్ని గడువు కంటే ముందే చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతినదు. రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత, రుణదాతలు మీ ఖాతాను మూసివేయబడిందిగా గుర్తిస్తారు.ఇది మీరు అప్పుబాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సూచిస్తుంది. ముఖ్యంగా మీరు జువీ×లను సమయానికి చెల్లించి ఉంటే, అది మీ క్రెడిట్ ప్రొఫైల్‌కు అనుకూలంగానే ఉంటుంది. క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే ప్రధాన అంశం రుణాన్ని ఎప్పుడు ముగించారన్నది కాదు, దాన్ని ఎలా నిర్వహించారన్నదే. అంటే, గతంలో చెల్లింపుల్లో ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, అవి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో కొనసాగుతాయి. కాబట్టి ముందుగానే లోన్ క్లోజ్ చేసినా, పాత తప్పులు స్వయద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతోసైన మార్పు ఏమిటంటే, 2026 జనవరి 1 నుంచి ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఫోర్‌క్లోజర్ లేదా ప్రీపేమెంట్ ఛార్జీలు రద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతో రుణగ్రహీతలకు ముందుగానే లోన్ ముగించడం మరింత సులభమైంది.అధిక వడ్డీ రేటు ఉన్న రుణాల విషయంలో ఫోర్‌క్లోజర్ ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది. దీని ద్వారా భవిష్యత్తులో చెల్లించాల్సిన వడ్డీ తగ్గుతుంది. అంతేకాకుండా, జువీ× భారం తగ్గడం వల్ల నెలవారీ ఖర్చుల్లో సౌలభ్యం కూడా కలుగుతుంది. మొత్తం చూస్తే లోన్‌ను ముందుగానే ముగించడం సాధారణంగా సరైన ఆర్థిక నిర్ణయంగా పరిగణించబడుతుంది. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం ఉండే అంశం రుణ చెల్లింపుల క్రమశిక్షణ మాత్రమే, గడువు ముందు క్లోజ్ చేయడం కాదు.

# స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు.9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

గురువారం, ఏప్రిల్ 30, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

12

## పూరి జగన్నాథ్ పరిచయం.. నా లైఫ్‌కు టర్నింగ్ పాయింట్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో సంగీత దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు రఘు కుంచె. కానీ చాలా కాలంగా ఇండస్ట్రీలో ఆయన సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు మారిన తర్వాత కూడా సంగీత పరిశ్రమ మాత్రం చెన్నై కేంద్రంగానే కొనసాగిందని రఘు కుంచె తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో అవకాశాల కోసం వెళ్లాల్సి రావడం, స్థానిక కళాకారులకు తక్కువ ప్రాధాన్యత లభించడం వంటి సవాళ్లను ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో జెమినీ టెలివిజన్ ప్రారంభం ఆయనకు కొత్త ద్వారాలు తెరిచింది. జీకే మోహన్ పరిచయంతో "యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికి యాంకర్‌గా మారిన రఘు, దాదాపు పదేళ్ల పాటు మంచి పేరు సంపాదించుకున్నారు. ఆ సమయంలో ఎక్కువ మంది మహిళా యాంకర్లు ఉండగా, రఘు ఒక మేల్ యాంకర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. కెమెరామెన్ సుధాకర్, మధు పర్చా, శ్రీధర్ వంటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఆయన ఇమేజ్ మరింత పెరిగిందని చెప్పారు."యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికే సంగీత దర్శకుడిగా తన మొదటి పాటను కంపోజ్ చేసిన రఘు, దానిని చంద్రబోస్ గారు రచించారని తెలిపారు. "క్షేమమా స్నేహం" పల్లవితో సాగే ఆ పాట అప్పట్లో ఎంతో మందిని అలరించిందని, ఇప్పటికీ చాలా మంది ఆ పాటను గుర్తుంచుకోవడం తన కెరీర్‌కు ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు.

## 20 ఏళ్ల 'పోకిరి'..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం 'పోకిరి'. సరిగ్గా 20 ఏళ్ల క్రితం 2006 ఏప్రిల్ 28న ఈ సినిమా విడుదలైంది. మొదటి రోజు నుంచే రికార్డుల వేట మొదలు పెట్టింది. అప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న అన్ని రికార్డులను తిరగరాసేసింది. 200లకు పైగా కేంద్రాల్లో 100 రోజులు, 15 కేంద్రాల్లో 200 రోజుల పాటు ప్రదర్శించబడిన మొదటి తెలుగు చిత్రంగా పోకిరి నిలిచింది. కేవలం రూ.12 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం దాదాపు రూ. 40 కోట్లకు పైగా షేర్ సాధించింది. తద్వారా ఈ షేర్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా పోకిరి రికార్డులకు ఎక్కింది. ఈ సినిమాలో మహేష్ సరసన ఇలియానా హీరోయిన్ గా నటించింది. అలాగే ప్రకాశ్ రాజ్, నాజర్, ఆశిష్ విద్యార్థి, షయాజీ షిండే, బ్రహ్మానందం, అలీ, వేణు మాధవ్, సత్య ప్రకాశ్, సుబ్బరాజు, మాస్టర్ భరత్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఇక పోకిరి సినిమాలో హైలెట్ అంటే మహేష్ పోషించిన పండుగాడు పాత్రనే అని చెప్పుకోవచ్చు. తన దైన శైలిలో మహేష్ బాబు చెప్పిన డైలాగులు, మేనరిజమ్స్ కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు.ఇదిలా ఉంటే పోకిరి సినిమా కథ రాసుకున్నప్పుడు తొలుత మహేశ్‌ని అనుకోలేదట పూరి జగన్నాథ్. మాస్ మహారాజ రవితేజని దృష్టిలో పెట్టుకొని ఈ స్టోరీని రెడీ చేశాడట. అయితే అప్పటికే రవితేజ చేతిలో పలు సినిమాలు ఉండడంతో పోకిరి సినిమాను చేయలేకపోయాడట రవితేజ. దీంతో సీన్ లోకి మహేశ్ ఎంట్రీ ఇచ్చేశారట. అలాగే ఈ సినిమాకు 'ఉత్తమ్ సింగ్.. సన్నాఫ్ సూర్య'అని టైటిల్‌ను పూరి ఫిక్స్ చేసుకున్నాడట. అయితే రవితేజ తప్పుకోవడం వల్ల టైటిల్‌తో పాటు కథలో కొన్ని మార్పులు చేసి పోకిరి అనేపోకిరి సినిమాకు హీరోయిన్‌గా ఇలియానా కూడా ఫస్ట్ చాయిస్ కాదు. తొలుత ఈ చిత్రానికి హీరోయిన్‌గా సూపర్ హీరోయిన్ అయేషా టాకియాను సంప్రదించారట. కానీ ఎందుకో ఆమె ఒప్పుకోలేదట. అలాగే బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్‌ని తీసుకున్నాక షూటింగ్‌కి రెడీ అవుతున్న సమయంలో ఆమె కూడా హ్యాండించిందట. దీంతో చివరి నిమిషంలో ఇలియానాను సంప్రదిస్తే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. మొత్తానికి పోకిరి లాంటి బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకున్న వీరు అన్ లక్కీ అని చెప్పవచ్చు.



## ఆ హీరోని నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నా.

ప్రముఖ నటుడు దర్శకుడు రవి బాబు త్వరలోనే రేజర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో రవిబాబు మాట్లాడుతూ.. తన కెరీర్, తోటి నటులతో అనుభవాలు, సినిమా పరిశ్రమలోని కొన్ని ధోరణులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా, సూపర్ స్టార్ మహేష్ బాబు వ్యక్తిత్వం గురించి, అలాగే సినిమా ఆడియో లాంచ్‌ల పట్ల తనకున్న తీవ్ర వ్యతిరేకత గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా ఉన్నాయి. మహేష్ బాబుతో కలిసి 'మురారి' చిత్రంలో పని చేసిన అనుభవం గురించి అడిగినప్పుడు, రవి బాబు మహేష్‌ను ప్రశంసించారు. చాలా కూల్ గా ఉంటాడు.. నాకు మహేష్ చిన్నప్పటి నుంచి తెలుసు. మా ఎదురింట్లోనే ఉండేవాడు," అని ఆయన గుర్తు చేసుకున్నారు. మహేష్ బాబు చాలా సరదాగా, నిరాడంబరంగా, క్యాజువల్‌గా ఉంటారని, "ఆ పెద్ద స్టార్ నేను" అనే వైఖరి ఆయనలో ఏమాత్రం కనిపించదని రవి బాబు వెల్లడించారు. ఆయన ఎప్పుడూ చాలా మామూలుగానే ఉంటారని, ఒక మంచి వ్యక్తిగా, మంచి మనిషిగా మహేష్‌ను ప్రశంసించారు రవిబాబు.అలాగే ఆడియో లాంచ్‌లు లేదా ఇతర సినిమా ప్రచార కార్యక్రమాలకు తాను హాజరుకానని రవి బాబు తెలిపారు. వాటిని చాలా బోరింగ్‌గా, ఉక్కిరిబిక్కిరి చేసే విధంగా భావిస్తానని పేర్కొన్నారు. తాను అసలు జన సమూహాల్లోకి వెళ్లే రకం కాదని, ఒక పెళ్లిలో 500 మంది ఉంటే భోజనం కూడా చేయకుండా వచ్చేస్తానని తన వ్యక్తిత్వాన్ని వివరించారు. ఆడియో లాంచ్‌లు తనను ఒక బందీగా కూర్చోబెట్టి, స్వీయ ప్రచార ప్రక్రియలా అనిపిస్తాయని రవి బాబు అభిప్రాయపడ్డారు. అక్కడ యాంకర్లు సోషల్ మీడియాలో వ్యక్తిని అనౌన్స్ చేయడం, వారి ఏ వీలు ప్లే చేయడం వంటభవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలావి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, వీలు ప్లే చేయడం వంటివి అసలు సంగీతానికి సంబంధించినవి కావని ఆయన అన్నారు.ఆడియో ఫంక్షన్లు సంగీతం గురించి జరగాలి కానీ, అక్కడ ఆడియో సిస్టమ్‌లు, ఎల్‌ఈడీ స్క్రీన్లు, డ్యాన్సర్‌లు వంటి వాటికే ప్రాధాన్యత ఉంటుందని, అది కేవలం ప్రచార కార్యక్రమంలాగే ఉంటుందని ఆయన విమర్శించారు. అందుకే తన సినిమాల ఆడియో ఫంక్షన్లకు కూడా తాను వెళ్లనని రవి బాబు స్పష్టం చేశారు. భవిష్యత్తులో అసలు ఆడియో రిలీజ్ ఫంక్షన్లే ఉండకపోవచ్చని, అవి ఒక వృథా అని చాలా మంది భావిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక పాట బాగుంటే దానంతట అదే ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని, హడావిడి చేయాల్సిన అవసరం లేదని రవి బాబు చెప్పుకొచ్చారు.



మ్యారేజ్ ముసుగులో మనీ ట్రాప్.. బిగ్‌బాస్ ఫేమ్ అషు రెడ్డి వర్సెస్ టెక్కీ ధర్మేంద్ర వివాదంలో ట్విస్ట్‌ల మీద ట్విస్టులు తెరపైకి వస్తున్నాయి. అషురెడ్డి అండ్ ఫ్యామిలీ తనను నిండా ముంచేశారని ధర్మేంద్ర సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు ఫైలయింది. రేపోమాపో అషురెడ్డి సహా ఆమె తల్లికి నోటీసులు ఇవ్వనున్నారు పోలీసులు. అషు రెడ్డి ఎపిసోడ్‌లో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. సెటిల్‌మెంట్ కోసం చీ=× ధర్మేంద్రకు ప్రతిపాదనలు పంపింది అషు. ఆ ఫోన్‌కాల్ ఆడియో రికార్డు ఇప్పుడు వైరల్ అవుతోంది.. అసలు, ఆ ఆడియోలో ఏముంది?. ధర్మేంద్ర అలియాస్ వెంకట్‌కి అషు ఇచ్చిన సెటిల్మెంట్ ఆఫర్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

అషురెడ్డి ఫోన్‌కాలఆడియో రికార్డు.ఇద్దరం కలిసి మాట్లాడుకుందామంటూ చీ=× ధర్మేంద్రకు అషు ప్రతిపాదన చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. సెటిల్మెంట్ ఆఫర్‌ను ధర్మేంద్ర ముందు ఉంచింది అషురెడ్డి.. పెద్ద మనుషుల మధ్య మాట్లాడుకుందాం.. తన తరఫున వేణుస్వామి, సీరియల్ నటి ప్రవీణ అక్క వస్తారని చెప్పుకొచ్చింది. లేదంటే, మనమిద్దరమే కలిసి కూర్చొని సెటిల్ చేసుకుందామంటూ మరో ఆఫర్ ఇచ్చింది అషురెడ్డి. మే వరకు టైమిస్తే కోటిన్నర రూపాయలు ఇచ్చేస్తానన్న అషు.. మిగతా డబ్బును లైఫ్‌లో సెటిలైయ్యాక ఇస్తానంటూ చెప్పింది. అయితే, ఈ వివాదంలోకి తన తల్లిని, అక్కను లాగొద్దంది అషురెడ్డి.. లేదు.. కుదరదు అంటే వేధింపుల కేసు పెడతానని ధర్మేంద్రను హెచ్చరించింది అషు.. అదే సమయంలో నీ ముఖం మళ్లీ చూడాలనుకోవడంలేదు.. దీని గురించి మాట్లాడాలనుకోవడం లేదంటూ చెప్పుకొచ్చింది అషురెడ్డి..

అషు రెడ్డి ఆడియో..హైకోర్టును ఆశ్రయించిన అషు రెడ్డి..మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది అషురెడ్డి.. తన వివరణ తీసుకోకుండానే కేసు నమోదు చేశారని పిటిషన్ దాఖలు చేసింది. పెళ్లి పేరుతో తనను మోసంచేసి 9 కోట్ల 8 లక్షలు తీసుకుందన్న ధర్మేంద్ర ఫిర్యాదుతో కేసు నమోదైంది. లోన్లు తీసుకొని మరీ అషురెడ్డి కోసం ఖర్చుచేశానన్నాడు ధర్మేంద్ర.. వారం కిందట నమోదుకాగా.. కేసు కొట్టివేయాలంటూ హైకోర్టుకు వెళ్లింది అషురెడ్డి..

## వేణుస్వామి, ప్రవీణ వస్తారు.. మాట్లాడుకుందాం రా..!

## ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..



టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

## 42 ఏళ్ల వయసులో నటుడిగా మారా..



ప్రముఖ రచయిత, నటుడు గొల్లపూడి మారుతీరావు.. తెలుగు సినిమా పై చెరగని సంతకం చేశారు ఈ దిగ్గజ నటుడు. ఎన్నో సినిమాలు, వైవిధ్యమైన పాత్రలు చేసి ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకున్నారు గొల్లపూడి మారుతీరావు. మొదట రచనా రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన, నటనకు మారిన తర్వాత ఎదురైన అనుభవాలను గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. నటన అనేది రచన కంటే సులువైన మార్గమని, ఇది తనకు ఎక్కువ పాపులారిటీని, ఆర్థిక ప్రయోజనాలను తెచ్చిపెట్టిందని గొల్లపూడి మారుతీరావు తెలిపారు. తన రచనా ప్రస్థానంలో ఎన్నో విజయాలు సాధించిన మారుతీరావు, నటనలో సులభంగా విజయం సాధించడం గురించి మాట్లాడారు. కె. విశ్వనాథ్ నటించిన తొలి చిత్రం –శుభసంకల్పం– కు, అలాగే ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం –ఆత్మగౌరవం– కు తానే రచయితనని ఆయన సగర్వంగా ప్రకటించారు. ఈ చిత్రాలు తన కెరీర్‌లో మైలురాళ్ళని ఆయన పేర్కొన్నారు. నటనలోకి ప్రవేశించిన తర్వాత పాత్రల

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com